No H. NL. 18   12 పేజీలు 0-75 పైసలు   4-1-1985 శుక్రవారం

జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి: 56   సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి   సంచిక: 1

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఇక వెంగళరావే దిక్కు!

(హైదరాబాదు విలేఖరి)

...సభ ఎన్నికలలో ఘోర పరా... దృష్ట్యా పి సి సి (ఐ) ని పునర్... రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) ని ...సభ ఎన్నికలకు సమాయత్తంచేసే ...త ను మాజీ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు అప్పగిస్తారని ...న్నది ఇందుకొరకే వెంగళ... కేంద్రమంత్రివర్గంలోకి తీసుకో... ఆయన బదులుగా శ్రీ అంజయ్యను ...న్నారని తెలిసింది.

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్(ఐ) ఓటమి ఆ పార్టీకి షాక్ ఇవ్వగా రాజకీయ వర్గాలకు దిగ్భ్రాంతి కలిగించింది. అయితే విచిత్రమేమిటంటే 1983 అసెంబ్లీ ఎన్నికల్లోకంటే ఇప్పుడు కాంగ్రెస్ (ఐ) పార్టీకి 10 శాతం ఓట్లు ఎక్కువగా వచ్చాయి. తె. దే పార్టీకి 94 లక్షల ఓట్లు రాగా 91 లక్షల ఓట్లు తెచ్చుకొని కాంగ్రెస్ (ఐ) ఓడిపోయింది కోస్తా ఆంధ్రలో అనేక ప్రాంతాలలో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులు కేవలం 10, 20 వేల ఓట్లతో ఓడిపోయారు. దీనిని బట్టిచూస్తే పార్టీకి ఆదరణ పెరిగిందని రుజువవుతున్నది. మొన్నటి ఎన్నికలలో రామారావు ప్రభంజనం వీచిందని అందరు అనుకుంటున్న విషయంలో వాస్తవం లేదని రాజకీయ వర్గాలవారు అంటున్నారు. కాంగ్రెస్ (ఐ) కి పెరిగిన ఆదరణను ఆ పార్టీవారు ఓట్ల రూపంలో రాబట్టుకోలేకపోయారని దీనికి తోడు ప్రచారంలో వెనుకంజ వేయడం, సరియైన అభ్యర్థులను ఎంపిక చేయక పోవడంవంటి పొరపాటు కారణంగా ఇందిరాగాంధీ మృతి తర్వాత ప్రజలకు

—కొనసాగింపు 12వ పేజీలో

చరిత్ర సృష్టించిన ప్రధాని రాజీవ్

44 శాతం ఓట్లు వచ్చిన తె.దే.కి 28 స్థానాలు
42 శాతం వచ్చిన కాంగ్రెస్ ఐకి 6 స్థానాలు!

మొత్తం 42 స్థానంలో శ్రీకాకుళం, రాజంపేట స్థానాల ఎన్నిక జరగలేదు. మిగతా 40 స్థానాలలో "తెలుగుదేశం" 28; కాంగ్రెస్ ఐ 6, బిజెపి, జనతా, సిపిఐ, సిపిఐ ఎం, కాంగ్రెస్ ఎస్, మజ్లిస్ ఒక్కొక్క స్థానం గెలుచుకున్నాయి.

విచిత్రమేమిటంటే, ఈ ఎన్నికల్లో 44 శాతం ఓట్లు వచ్చిన తెలుగుదేశం పార్టీ 28 స్థానాలను గెలుచుకోగా, కాంగ్రెస్ ఐకి 42 శాతం ఓట్లు వచ్చినా, స్థానాలు మాత్రం ఆరే దక్కాయి. మొత్తం రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3 కోట్ల 20 లక్షలు కాగా, తెలుగుదేశం [illegible] పోలయ్యాయి; అందులో తె. దే. 32 స్థానాలకుగాను 95 66 690 ఓట్లు తెచ్చుకున్నది. అంటే 44 శాతం అన్నమాట. బిజెపి, సిపిఐ, సిపిఎం, జనతా, కాంగ్రెస్ ఎస్ వగైరా మిత్రపక్షాలు ఎనిమిది స్థానాలలో పోటీ చేసి 10,04060 ఓట్లు పొందాయి. తె. దే., మిత్రపక్షాలు కలిసి 53 శాతం ఓట్లు తెచ్చుకున్నాయి.

కాంగ్రెస్ ఐ 41 స్థానాలకు పోటీ చేసి 90,91,783 ఓట్లు తెచ్చుకున్నది. అంటే 42 శాతం అన్నమాట. ఐకి వచ్చిన స్థానాలు మాత్రం ఆరే.

రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల వివరాలు దిగువ ఉన్నాయి.

పార్వతీపురం (ఎస్. టి.)

కిశోర్‌చంద్ర సూర్యనారాయణ దేవ్ (కాం. ఎస్) 233175 వి. [illegible] (కాం. ఐ) 184195
తేడా: 48980

బొబ్బిలి

ఆనందగజపతిరాజు (తె. దే.) 315186 పి. సాంబశివరాజు (కాం. ఐ) 177573,
తేడా: 137613

విశాఖపట్నం

భాట్టం శ్రీరామమూర్తి (తె. దే.) 334399, జి. అప్పలస్వామి (కాం. ఐ) 193968
తేడా: 140431

పార్లమెంటు ఎన్నికల ఫలితాలు

భద్రాచలం (ఎస్. టి.)

ఎస్. రామయ్య (సిపిఐ) 191618, రాధాబాయి ఆనందరావు (కాం. ఐ) 170978.
తేడా: 21640

అనకాపల్లి

పి. అప్పలనరసింహం (తె. దే.) 322847 ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు (కాం. ఐ) 147631,
తేడా: 74716

కాకినాడ

తోట గోపాలకృష్ణ (తె. దే.) 344038 ఎం. ఎస్. సంజీవరావు (కాం. ఐ) 214324,
తేడా: 129714

రాజమండ్రి

సి. హెచ్. శ్రీహరిరావు (తె. దే.) 381091, ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు (కాం. ఐ) 227213,
తేడా: 153878

అమలాపురం (ఎస్. సి.)

ఎ. జె. వి. బి. మహేశ్వరరావు (తె. దే.) 317481, కుసుమ కృష్ణమూర్తి (కాం. ఐ) 197750,
తేడా: 119731

నర్సాపురం

బి. విజయకుమార్ రాజ (తె. దే.) 388584, అల్లూరి సుభాష్ చంద్రబోస్ (కాం. ఐ) 171169
తేడా: 198874

ఏలూరు

కె. బుల్లిరామయ్య (తె. దే.) 351940, వి. వి. ఆర్. పార్థసారథి (కాం. ఐ) 239838
తేడా: 111652

బాపట్ల

చిమటా సాంబు (తె.దే.) 290492 ఎం. రాజేశ్వరరావు (కాం. ఐ) 256072
తేడా: 34420

మచిలీపట్నం

కె. సాంబశివరావు (కాం. ఐ) 272613, వడ్డే రంగారావు (తె. దే.) 263520,
తేడా: 9093

విజయవాడ

వడ్డే శోభనాద్రీశ్వరరావు (తె.దే.) 318023, చెన్నుపాటి విద్య (కాం. ఐ) 289579
తేడా: 28444

తెనాలి

నిశ్శంకరరావు వెంకటరత్నం (తె. దే.) 256758, [illegible] (కాం. ఐ) 246328
తేడా: 10429

గుంటూరు

ఎన్. జి. రంగా (కాం. ఐ) 283589 ఎం. చంద్రశేఖరరావు (తె.దే.) 281695
తేడా: 1,890

నరసరావుపేట

కాటూరి నారాయణస్వామి (తె. దే.) 295059, కాసు బ్రహ్మానందరెడ్డి 280821,
తేడా: 14238

ఒంగోలు

బెజవాడ పాపిరెడ్డి (తె. దే.) 288662, పులి వెంకటరెడ్డి (కాం. ఐ) 269510
తేడా: 18143

నెల్లూరు (ఎస్. సి.)

పుచ్చలపల్లి పెంచలయ్య (తె.దే.) 296284, ఓ. దేవల్లి వెంకటసుబ్బయ్య (కాం. ఐ) 242733,
తేడా: 53551

తిరుపతి (ఎస్. సి.)

డాక్టర్ చింతా మోహన్ (తె. దే.)

—మిగతా 10వ పేజీలో

రాష్ట్రాలవారీగా ఎన్నిక ఫలితాలు

రాష్ట్రాలవారీగా పార్లమెంట్ ఎన్నిక ఫలితాలు ఇవీ.

మొత్తం: 515
ఎన్నిక జరిగినవి: 508

ఆం. ప్ర. (42) తెలుగుదేశం 28, కాంగ్రెస్ ఐ 6 బిజెపి 1, జనతా 1, సిపిఐఎం 1, సిపిఐ 1, కాంగ్రెస్ ఎస్ 1 మజ్లిస్ 1, రెండుస్థానాలకు ఎన్నిక జరగలేదు.

బీహార్ (54) కాంగ్రెస్ ఐ 48, సిపిఐ 2, డి ఎం కె పి 1, జనతా 1, కాంగ్రెస్ జె 1, ఇండిపెండెంట్లు 1.

గుజరాత్ (26) కాంగ్రెస్ ఐ 23. బిజెపి 1. ఇతరులు: 2.

హార్యానా (10 కాంగ్రెస్ ఐ 10.

హిమాచల్ ప్రదేశ్ (3) కాంగ్రెస్ ఐ 3.

కర్నాటక (28) కాంగ్రెస్ ఐ 24, జనతా 4.

కేరళ (20) కాంగ్రెస్ ఐ 13, ముస్లింలీగ్ 2, కేరళ కాంగ్రెస్ జె 2, కాంగ్రెస్ ఎస్ 1, సిపిఐఎం 1, జనతా 1.

మధ్యప్రదేశ్ (40) కాంగ్రెస్ ఐ: 30 లోహార్‌లో ఎన్నిక జరగలేదు.

మహారాష్ట్ర (48) కాంగ్రెస్ ఐ 43 కాంగ్రెస్ ఎస్ 2, జనతా 1, పి. డబ్ల్యు. పి. 1, ఇండి 1.

రాజస్థాన్ (25) కాంగ్రెస్ ఐ 25.

తమిళనాడు (39) (ఒక్కస్థానం ఎన్నిక జరగలేదు.) కాంగ్రెస్ ఐ 25, ఎఐఎడిఎంకె 12, డిఎంకె 1,

ఒరిస్సా (21) కాంగ్రెస్ ఐ 20, జనతా 1.

త్రిపుర ( ) సిపిఐఎం 2.

ఉత్తరప్రదేశ్ (85) కాంగ్రెస్ ఐ 82, డి. ఎం. కె. పి. 2, ఒక్కస్థానం ఎన్నిక జరగలేదు.

ప. బెంగాల్ (42) సిపిఐఎం 18, కాంగ్రెస్ ఐ 16, ఆర్ ఎస్ పి 3, సిపిఐ 3 ఎఫ్. బి 2,

జమీన్‌రైతు

దిగ్భ్రమంగొలిపే గెలుపు

లోకసభ ఎన్నికల ఫలితాలు దిగ్భ్రమగొలుపుతున్నాయి; దిమ్మెత్తిస్తున్నాయి; లోకసభ, సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తుతున్నాయి, కీర్తిలాడు ఓట్లుకూడా మున్నెన్నడూ లేనన్ని రావడం ప్రజలను మూర్ఛింపచేస్తున్నది మూగగావిస్తున్నది.

విశిష్టమైన పరిస్థితుల్లో జరిగిన ఎన్నికలివి. ఇందిరాగాంధీ హఠాత్తుగా దారుణంగా హత్యగావింపబడింది. ఆమె స్థానాన్ని ఆక్రమించే అంతస్తు కలిగిన నాయకులులేరు. ప్రతిపక్షం చెదిరిపు. పోరాటం తీవ్రంగావుంది. దేశ సమగ్రత, సుస్థిరతలు పెద్ద ప్రశ్నార్థకాలుగా తయారైనాయి. మిశ్రమ ప్రభుత్వం అనివార్యమని రామారావు మొదలు మొరార్జీ వరకు చేస్తుండిరవిరాదం కలిపిరపెడుతుంటినిది అనుభవంలేని కుర్రవాడుమ వరిపాలి రాజీవ్‌గాంధీని ప్రతిపక్షాలు తుల్కావగా చూస్తుండిరా. అకృవిశ్వాసంతో చేస్తుండినమాటలో, పుత్ర జాకరింపో తెలియదుకాని, కాంగ్రెస్‌ను చిత్తుచేసి మరొకమారు తాము ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించగలమనే ధీమాను ప్రతిపక్షం ప్రదర్శిస్తుండినాయి. అత్యర్థం నిర్ణయానికి, ఎలక్షన ఏర్పాట్లకు సైతం కాంగ్రెస్‌కు సమయంలేదు. అటువంటి గందరగోళ అయోమయ అగమ్యగోచర వాతావరణంలో అవ్యవధిగా పెత్తనంచిన ఎన్నికలివి అన్ని సమస్యలు, అన్ని అననుకూల పరిస్థితులమధ్య పిలంగనే, అనుభవంలేని రాజీవ్‌గాంధీ ఏకాకిగా ఎన్నికలను ఎదుర్కొన నిర్వర్తించింది. అయినా తన తాతకు, తల్లికి లభించిన ప్రజాదరణ కట్టలు తెంచుకొని ప్రవహించడం చరిత్రాత్మకమైన అపూర్వ సంఘటన.

అస్సాం, పంజాబ్ రాష్ట్రాల ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో మిగిలిపోయిన స్థానాలను మినహాయించి ఎన్నికలు పూర్తి అయిన 508 స్థానాలలో కాంగ్రెస్ 400 సీట్లు పొందగలగడం స్వతంత్ర భారత చరిత్రలోనే అపూర్వం. 1952లో 489 సీట్లకుగా 364; 1957లో 494 కుగా 371; 1962లో 494కుగా 361; 1967లో 520కి గా 283; 1971లో 518కి గా 352; ఎమర్జెన్సీ అనంతరం 1977లో 542 కుగా 154; 1980 లో 542 కుగా 353 స్థానాలను కాంగ్రెస్ పొందగలిగింది. గత ఏడుసార్యాయాలలో స్థానాలసంఖ్యలో (371) లోకాని, ఓట్లశాతంలోకాని (47.8, కాంగ్రెస్ రికార్డు సృష్టించిన ఎన్నిక 1957; అంటే పండిట్ నెహ్రూ ప్రధానిత్వంలో; కాంగ్రెస్ అతిరథ మహారథులందరూ ఏకంగా పార్టీలో వున్నప్పటన్నమాట. ఆ రికార్డును అధిగమించి కొత్తచరిత్రను సృష్టించినవ్యక్తి రాజీవ్ గాంధీదే.

నాలుగువందల స్థానాలు ఇవ్వడమంటే ప్రజలు రాజీవ్ మీద అంతగా అనంతమైన, అకుంఠితమైన విశ్వాసాన్ని వుంచారన్నమాట. అది వ్యక్తివిశ్వాసంకాదు; అపారమైనబాధ్యత, మోతుతేసింది. ఆ బాధ్యతను నమర్థవంతంగా నిర్వర్తించగలడని, ఆ బాధ్యతను దివ్యంగా మోయగలడనే నమ్మకం ఈ రెండునెలల ఆయన నాయకత్వం ప్రజలలో కల్గిస్తున్నది. దేశసమగ్రత, సుస్థిరతలు ఆయన ఎన్నికల నినాదాలైనాయి; ప్రజలు వాటికే ఓటువేశారని, తాను వాటికోసరం అహరహం కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీయిచ్చారు. పంజాబ్ సమస్యా పరిష్కారానికి చిత్తశుద్ధితో గట్టిగా ప్రయత్నించగలనని కూడా మాటయిచ్చారు. అంతేకాదు స్వచ్ఛమైన, నీతివంతమైన పరిపాలనను ప్రసాదించగలనని ప్రకటించారు పరిమిత సంఖ్యలో, కొత్తరకం మంత్రివర్గ నిర్మాణం, కర్నాటకలో ఇదివరకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ విముఖతను చూపడంలో రాజీవ్ కర్తవ్య దీక్షత ద్యోతకమవుతున్నది చేయగలిగిందే చెప్పడం, చెప్పింది తప్పక చేయడం ఆయన విధానంగా వుంటుందనే విశ్వాసం కలుగుతున్నది. దేశ సుస్థిరత; సమగ్రత, పురోభివృద్ధి సామాన్య ప్రజల సంక్షేమం లక్ష్యాలుగాకూడా సమానన్యాయాలకు రాజీవ్ ప్రధానిత్వంలో భద్రత వుంటుందని ఆశించవచ్చు. ప్రజల ఆశీర్వాదబలంతో అధికారానికి వచ్చిన రాజీవ్‌కు జేజేలు చెప్తున్నాము; ఆయన పాలన దేశచరిత్రలో సువర్ణాధ్యాయం కావాలని ఆకాంక్షిస్తున్నాము.

ఈ ఎన్నికలలో జాతీయ ప్రతిపక్షం నేవి తుడిచిపెట్టుకొనిపోయాయి, ఇది వ్యాయఅత్యంతావసరమే. అయినా పార్లమెంటులో వుండదగిన వాజ్‌పాయ్ చంద్రశేఖర్, రాంజెఠ్మలాని, సమర్‌ముఖర్జీ బహుగుణ, ఫెర్నాండెజ్, బిజుపట్నాయక్ వంటివారైనా ఎన్నికైవుంటే బాగుండేది. ప్రతిపక్షవాణి మూగబోవడం ప్రజాస్వామ్య విజయానికి మంచిదికాదు.

ఈ సందర్భంలో ఒక్కటేకొరత. జాతీయ జనజీవన స్రవంతి నుండి మనరాష్ట్రం వేరుపడిందన్నదే కొరత.

ప్రతిపక్షాలు ధోరణి మార్చుకోవాలి!

'లోకసభ ఎన్నికలలో ప్రతిపక్షాలు తుడిచిపెట్టుకపోతా'యని ఎన్నికలముందు రాజీవ్‌గాంధీ చెప్పింది జోస్యంకాదు, నత్యం అని నిరూపణ అయింది. ప్రతిపక్షం అని చెప్పుకోదగి చేటు మిగలదు దాతుడిచిపెట్టుక పోయింది, ఉన్నామంటే ఉన్నామన్నట్టు. నామమాత్రంగా మూడు నాలుగేసి స్థానాలు వచ్చాయి జాతీయ పార్టీలకు.

ఇదంతా ఇందిరాగాంధీ హాస భూతి పవనాల ప్రభావమేనని, ఓటర్లు 'సెంటిమెంట్'తో కాంగ్రెస్ కు ఓటువేశారని అనుకోవడం పొరపాటు. అదేనిజమైతే, ఆ సెంటిమెంట్ ఆంధ్రప్రదేశ్‌లోకూడా బలంగా వుండాలికదా! ఇందిరాగాంధీ సానుభూతి ఒక కారణమైతే, దానితో పాటు మరికొన్ని కారణాలూ ఉన్నాయి ఓటరు ఈ నిర్ణయం చేయడానికి! ఈ మధ్యకాలంలో ...

జనవాణి

పంచసంలు, పొంతనలేని ప్రకటనలతు, కీచులాటలు, నంబీపల్లో ఆలో వెనుగ్గ ఓటరు, మరొకవైపు కొత్తదనాన్ని హంతో ఉత్సాహంతో పరిశుభ్రమైన చరిత్రతో తన ముందుకొచ్చిన రాజీవ్‌ను అభిమానించాడు, ఈదేశానికి పట్టిన పీడ అన్నిటినీ తొలగించి, మంచిపాలనను మళ్లించగల యువకుడుగా రాజీవ్‌ను దర్శించారు. అందుకే రాజీవ్‌కు తిరుగులేని విజయం చేకూర్చారు.

ఇది ప్రతిపక్షాలకొక గుణపాఠం. దేశం రాజీవ్‌మీద పెద్దబాధ్యతే మోపింది; అంతటి విశ్వాసాన్ని ఏర్పరచుకొన్నది. ఇక ఈపరిస్థితుల్లో ప్రతిపక్షం తమ వెనుకటి ధోరణి మార్చుకొని, ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోయే ప్రయత్నంలో రాజీవ్‌కు సహకరిస్తే ప్రజలు హర్షిస్తారు. దేనికిమాటికి విమర్శిస్తూ విమర్శించడమే పనిగా పెట్టుకోవడం కాకుండా, ఈ యువకుడికి చేయూత ...

—కొనసాగింపు 12 పేజీలో

కాంగ్రెస్‌లో ఏమైనా మార్పు వస్తుందా?

పార్లమెంటు ఎన్నికలలో మీ ఊహలు అంచనాలన్నీ తారుమారయ్యాయి. 'గాలి వీచిందంటే అన్నీ కాంగ్రెస్ కే' (డిసెంబర్ 21) అని మీరు రాయడం ఎంత పొరపాటో ఎన్నికలఫలితాలు నిరూపించాయి. ఒకప్పుడు ఎన్నికల ఫలితాలను ఖచ్చితంగా బేరీజువేసి యదార్థం రాయగల్గిన 'జమీన్‌రైతు' ఇప్పుడింత తారుమారుగా రాస్తున్నదంటే, ఇది వాస్తవాలను కప్పిపుచ్చడమేగదా?

కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షాలనెదిరిగా లేదు. వ్యక్తినిందకు దిగజారారు. పైగా తామే జాతీయవాదులైనట్లు, తక్కినవారిని విచ్ఛిన్నకర శక్తులకింద జమకట్టి మాట్లాడడంకూడా ప్రజలలో ఏవగింపు కలిగించింది. దేశంలోని కొన్ని ప్రాంతాలవల్ల కేంద్రప్రభుత్వం చిన్నచూపే ప్రాంతీయపార్టీల ఆవిర్భావానికి కారణమని ఈ నాయకులు గుర్తిస్తే, జాతీయ తత్వంగల్గిన అందరిలు కాంగ్రెస్ నెందుకు నిరాకరించిందీ స్పష్టమవుతుంది. తమ అసమర్థతను కప్పిపుచ్చ...

మేము-మీరు

కోడానికి తెలుగుదేశంపార్టీని నిందించి ప్రయోజనమేమిటి?

'ఇందిరాసానుభూతి'పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళలోనూ దేశమంతా ప్రబలంగా వ్యక్తంకాగా, ఒక్క మన రాష్ట్రం మాత్రం అందుకు వ్యతిరేకంగా నిల్చిందంటే, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఎంత కర్తీసంగావుందో తేలిపోయింది.

కొంప 7వ పేజీలో

శ్రీకారంతో పాటే స్వాహాకారమూ మొదలై
నష్టాల ఊబిలో గొంతుదాకా మునిగిపోయి
875 మంది కార్మికులను నడివీధి పాల్జేసిన

స్పిన్నింగ్ మిల్లు విషాదగాథ

మా ప్రత్యేక విలేకరి

వరివస్తుం వచ్చేళ్ళ కిందట అను కుంటాను— ఒకనాటి మంత్రిగారు నెల్లూరు కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు [illegible] వచ్చారు. అప్పటికి మిల్లు ప్రారంభించి రెండేళ్ళయి వుంటుంది. మంత్రి వెంకన్నయ్య ఒక స్థానిక కావన పద్యం మిల్లుని గూర్చి సంద్రవర్గంతో ఇట్లా వ్యాఖ్యానించాను.

"ఇది స్పిన్నింగ్ మిల్లు కాదు, స్విండ్లింగ్ (Swindling స్వాహాచేయటం) మిల్లు" అని. మరొక మాటలో చెప్పాలంటే, ఈ సహకార నూలు మిల్లు స్వాహాకార నూలు మిల్లుగా ప్రసిద్ధికెక్కిందని చెప్పవచ్చు.

1972లో ప్రారంభమైన ఈ స్పిన్నింగ్ మిల్లు—మధ్యలో ఒక్క సంవత్సరం తప్ప — పన్నెండేళ్ల నష్టాల ఊబిలో కూరుకుపోతూ వచ్చిందంటే, అది స్వాహాకారం కాక సహకారం ఎట్లా అవుతుంది చెప్పండి? దేశంలోని నూలు మిల్లులన్నీ లాభంగా నడుస్తూ, లక్షలు లక్షలు లాభాలార్జిస్తుంటే, ఈ సహకార మిల్లు నష్టాల్లో నడుస్తూ వుంటే, ఇది ఎవరి తప్పు అనాలి?

875 మంది కార్మికులు, ఉద్యోగులు ఈనాడు నిరుద్యోగులై, నిర్వాసితులై, నిరాశ్రయులై నడివీధిపాలయ్యారంటే, అది విష్పంశయంగా ఎవరి పాలకవర్గ నిర్వాకమో చెప్పనక్కర్లేదు. మిల్లు మూతపడి దాదాపు ఆరునెలలు కావస్తున్నది. అసలు అంతకు ముందే మొదలయింది మిల్లుకు చిల్లులు పడటం. అమాంతంగా చెప్పాలంటే, రెండుకోట్లా 80 లక్షల 'తగలేసి' ఈ మిల్లును ప్రారంభించిన నాటినుంచీ మొదలయింది నష్ట పరంపర. మిల్లుకు శ్రీకారంతోపాటు స్వాహాకారంకూడా చుట్టి ఎత్తి ప్రారంభించారు. ఆనాటినుంచి-మధ్యలో రాజశేఖరంగారు మేనేజింగ్ డైరెక్టరుగా వున్న కొంతకాలంతప్ప - రోజురోజుకూ మిల్లు నష్టాల ఊబిలో కూరుకుపోతూనే వుంది.

1964లో మిల్లుకు పునాదిరాయి వేసి భవన నిర్మాణంలోనే నానా గొడవలూ వచ్చి, 1970లో యంత్రపరికరాలు అమర్చి, 1972 నుండి నూలు ఉత్పత్తి ప్రారంభించిన ఈ మిల్లులో ఇన్నాళ్లూ 26 వేల కదురు వున్నాయి. రోజుకు కొమ్ముసిమెంట్ కిలోగ్రాముల దూదిని వడకాలి చేయాలంటే మిల్లు '[illegible]', దూదికావాలంటే దుడ్డు కావాలి; దుడ్డు కావాలంటే మిల్లుకు లాభం రావాలి; లాభం రావాలంటే...?

అది దుస్సాధ్యమేమీకాదు. చేర్మనా, మేనేజింగ్ డైరెక్టరు వగైరా మూల విరాట్టులకు మిల్లును బాగుపర్చాలనే శ్రద్ధ, చిత్తశుద్ధి వుండాలి. చిన్న ఉదాహరణ-ఇతర మిల్లుల్లో 70 గ్రాముల స్పిండిల్

—కొరవ 10వ పేజీలో

సర్వేపల్లి- ఎక్కడకీసేరు. సర్వే' అనేపదానికి అర్థం ఏమిటి? ఇంగ్లీషులో సర్వే (Survey) అంటే, దానికీ ఈ పేరుకూ సంబంధంలేదు.

కావనాలు పరిశీలిస్తే, సర్వేపల్లి ఒక నాటి కేంద్రస్థానమని తెలుస్తుంది. చేసుకునే వివాహం [illegible] కాలానికి అమర్ [illegible] అన్ల ఆర్ల పాడిపెద్దన 'ఎరుకలైనలో' అనే పద్యం వల్ల తెలుసుకోవచ్చు. "....నొక గ్రామ రత్నపేరా గ్రామ [illegible] సీమం యందు సిద్ధి" అంటారు తిక్కన గిరి కావనంలో 'ఎరుకలైనలే' అనుతుంది. మరియు కూడ కావనంలో- ననంపల్లిసీమలో ముత్తుకూరుగ్రామం అని [illegible] షేంది. నారికేళ్ళపల్లి కావనంలో- "రావేల ముద్దుకృష్ణప్పనాయని [illegible] యశవంతు తిమ్మనింగు [illegible] కావనం 'నెరియపల్లిశీమలో మాకు ఆసరా నకు పాలించిన చెరువు".... అంటుంది.

16 7-18 నాటి వీరన్న కసుపూడు కావనం" లో కపాలగోత్రోద్భవులమ్మా శ్రీ వెంగళప్ప పౌత్రులైన రావుల వెంకటప్ప(పుత్రులు రావులవెంకటప్ప) వీరన్న కసుపూడు విశ్వేశ్వరస్వామి కిచ్చిన ధర్మకావనం "రావుల వెంకటపతినాయనింవారు తనకు పెంటెపతి దేవ రాయలవారు 'అమరానక' పాలించిన వీరన్న కసుపూడు గ్రామాన వెల్లిన సుఖాగాను రావుల వెంకటప్పనాయకం

ఒకప్పుడు వరి పైరుకు ప్రసిద్ధిగనుకనే సర్వేపల్లి అనే పేరువచ్చింది

గారికి [illegible]... "అని ఉంది.

'మరుపు'నూరు కావనంలో రావెల ముద్దుకృష్ణప్పనాయని కు[illegible] గురవు పల్లి వేయించి యిచ్చిన కావనం

ఊరూ - పేరు

వావింటపర్తి కృష్ణరావు

అని వుంది. 'రాజువర్మ[illegible]కరం'లో వాసిరెడ్డి ముద్దుకృష్ణయ్యనుగూర్చి ఒక పద్యం వుంది.

సీ॥ తెరటి మున్నుదొంతు గెలుపులు గలితెనా

—కొరవ 11వ పేజీలో

నెల్లూరు పార్లమెంటు స్థానం: ఓటింగ్ సరళి

[పార్లమెంటు ఎన్నికలలో నెల్లూరు స్థానం ఓటింగ్ వివరాలు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా యిస్తున్నాము. ఈనాడు సర్వేపల్లి నియోజకవర్గ వివరాలు-]

బూత్ నెం	తె.దే.	కాం.
1 పల్లిపాడు	366	170
2 ,,	352	132
3 రేబాల	376	190
4 ,,	350	103
5 [illegible]	141	128
6 పుష్పాడు	223	[illegible]
7 [illegible]	307	377
8 ముదివర్తిపాలెం	121	207
9 ,,	[illegible]	281
10 [illegible]	350	132
11 ,,	278	281
12 [illegible]	144	338
13 [illegible]	108	145
14 [illegible]	261	327
15 ,,	278	207
16 ,,	278	211
17 [illegible]	376	248
18 ,,	369	204
19 ,,	336	345
20 [illegible]	377	197
21 ,,	316	180
22 సోమరాజుపల్లి	313	389
23 [illegible]	392	93
24 ,,	86	75
25 [illegible]	328	238
26 ,,	285	[illegible]
27 [illegible]	223	[illegible]
28 ,,	158	164
29 [illegible]	362	182
30 ,,	404	145
31 ,,	404	176
32 ,,	405	163
33 [illegible]	385	227
34 [illegible]పేట-II	34	163
35 ,,	380	133
36 ,,	386	98
37 జగదేవిపేట	329	255
38 ,,	328	217
39 ,,	381	116
40 గుడివల్లిపాడు	350	381
41 [illegible]	117	184
42 కోడూరుపాడు	301	110
43 ,,	251	97
44 నారాయణరెడ్డిపేట	399	2 9
45 ,,	398	175
46 ,,	441	119
47 జల్లిపురం	375	[illegible]
48 ,,	419	[illegible]
49 నవలాకులతోట	488	29
50 పెదచెరుకూరు	276	189
51 ,,	260	185

—కొరవ 10 వ పేజీలో

నిధుల కొరత-
కార్యకర్తల నిర్లక్ష్యం-
'దేశం' ధనప్రవాహం-
ఓటర్ల మనసులోని మర్మం

నెల్లూరు స్థానానికి సంబంధించి మా పూహలు, అంచనాలు, అభిప్రాయాలు తల్లక్రిందులైనాయి; మావేకాదు; అందరివీ, అన్ని పత్రికలవి కూడా మారయ్యాయి. ఓటర్లు ఎన్నికల అంచనాలు వేసేవారిమీద, పూహాగానాలు చేసేవారిమీద పెద్దదైనా మత్తుమందు చల్లారా? మాయాజాలం చేశారా? అనిపిస్తున్నది. స్వాతంత్ర్యానంతరం ఇది ఎనిమిదవ లోక్‌సభ ఎన్నిక; అట్లనే 1952 నుంచి సారపాటువడిన, మోసపోయిన ఎన్నికలు మరొకటిలేదు. ఓటర్లు మోసం చేశారని అరోపించదంలేదు; అట్లా అనడం అపరాధమే అవుతుంది. కాని ఓటర్ల మనసులోని మర్మాన్ని కించిత్‌కూడా గ్రహించలేకపోయామని వొప్పుకోక తప్పదు.

ఇందిరాగాంధీ దారుణ హత్యోదంతం వల్ల ప్రజల్లో ఏర్పడిన సానుభూతి మున్నా అమకున్నా; ముఖ్యమంత్రి రామారావుమీద గ్లామర్ తగ్గిందనే అభిప్రాయం కూడా దాటింది. ఇన్నికారణాలవల్ల నెల్లూరులో కాంగ్రెస్ విజయం ఖాయమనుకున్నాము: ఓట్ల వివరంచూసినా అట్లా అనుకోవడం పొరపాటు కాదనుకుంటాము. ఏ నియోజకవర్గం తీసుకున్నా గతంలోకంటే కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లసంఖ్య పెరిగింది. నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి 1980లోకంటే ఈసారి 40 వేల ఓట్లు అధికంగా వచ్చాయి; అట్లనే తెలుగుదేశం అభ్యర్థికి గతవర్యాయంకంటే ఈసారి 87వేలఓట్లు తగ్గాయి. గతవర్యాయం తె. దే. అభ్యర్థి 1,21,000 ఓట్ల మెజారిటీతో గెలిస్తే; ఈసారి మెజారిటీ 53 వేలు మాత్రమే. దీన్నిబట్టి తెలుగుదేశం ప్రాభవం తగ్గుముఖం పడుతున్నదని తేటతుంది, కాంగ్రెస్ ఓటమిని సమర్థించుకోడానికి ఈమాట అనడంలేదు; వాస్తవపరిస్థితి వివరించడమే మా వుద్దేశ్యం.

కాంగ్రెస్ ఓటమికి కారణాలు వెతక

నెల్లూరు నియోజకవర్గం ఓట్ల వివరాలు

నియోజకవర్గం	తె.దే.	కాంగ్రెసు	ఆశీర్వాదం	దాసు	శంకరయ్య
నెల్లూరు	40,297	41,795	128	431	51
రాపూరు	34,915	30,038	270	1,036	280
గూడూరు	55,682	37,214	215	757	260
సర్వేపల్లి	46,845	34,277	248	891	298
ఆత్మకూరు	40,027	35,296	309	1,080	301
కోవూరు	44,255	28,098	160	739	146
అల్లూరు	34,241	29,926	209	726	178
	2,96,262	2,42,694	1,549	5,690	1,450

మొత్తం 8,53,267 ఓటర్లలో 5,59,512 ఓట్లు పోలింగు కాగా, అందులో 11,827 ఓట్లు చెల్లకుండా పోయాయి.

కాంగ్రెస్ ఓటమికి అనేక కారణాలు!

1983 వరకు కావలవలకు ఏడు ఎన్నికలు జరిగాయి. ఈ పదిహేనులో పార్లమెంటు-అసెంబ్లీ కలసి జరిగినవి మూడు నాలుగింటిని మినహాయిస్తే ఒక రకమైన ప్రాయం వుందినది. ఆయన కొత్త మేకప్‌లో ప్రచారానికి వచ్చినా, ఆయన సభలకు అంతకుముందు వేలంవెర్రిగా వచ్చినంతజనం రాలేదనేదికూడా రుజువు

నెల్లూరు ఫలితం: ఒక సమీక్ష

ఎన్నికల్లో ఓటర్లను, ఓటింగు తీరును చూచాము. ఒక్కోసారి కొన్నికొన్ని స్థానాలలో అనుకున్న దొకటి అయినదొకటి అయినా, ఇంత హోరాహోరీగా సైంది. నెల్లూరు పటిష్టమైనా తెలుగుదేశం అభ్యర్థి ప్రచారం మరీ మొదటి రెండు వారాలు దొర్తారులేదు వీటన్నిటికీమించి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఓడేపల్లిపై మంచి లేము; ఎవరిమీద నిందలు వేయలేము కాని చివరివారంరోజులలో తెలుగుదేశం ఎంతగా విజృంభించిందో కాంగ్రెస్ అంతగా చప్పబడింది. నిధుల కొరత, పోలింగు విషయంలో నిర్లక్ష్యం; కడకు సరైన ఏజంట్లనుకూడా పెట్టుకోలేకపోవడం కాంగ్రెస్ విఫలతకు దారితీసిన కారణాలలో కొన్ని. చేసినా చేయకపోయినా ఓడేపల్లి గెలిచితీరుతాడనే దృఢ విశ్వాసం కాంగ్రెస్ వారిలో పేరుకుపోవడం కూడా కల్గించింది. ప్రచారం దృష్టినుండి కూడా కాంగ్రెస్ చాల వెనుకబడింది. ఒక్క జనార్దనరెడ్డిని మినహాయిస్తే బయటనుండి ఇంకెవరొచ్చారు? జనార్దనరెడ్డికికూడా ఒక్క నెల్లూరు నియోజకవర్గంమీదనే తన శక్తి యుక్తులను కేంద్రీకరించడానికి సమయం ఎక్కడుండినది? తిరుపతి, ఒంగోలు నియోజకవర్గాలనుకూడా ఆయన చుట్టి రావలసివచ్చిందిగదా? నెల్లూరు కార్యకర్తలెంతో, తిరుపతికనవుకూడా అంత ఆయన నెత్తిన పడిందిగదా? ప్రధాని కాలేదు. సినీహీరో కృష్ణకాని నెల్లూరుకు రాలేకపోవడం పెద్ద లోపంకాదా? వారి సభలవల్ల ఓటర్లలో కొంతకొంతైనా మార్పు వచ్చివుండేదటలా? ఈవిధంగా ఎన్నో ప్రశ్నలు ఒకదాన్నొకటి తరుము కొని వస్తున్నాయి. కాని ఈ కారణాల వల్ల ఓడిపోయామనుకోడానికి, ఓటమి ఒక్క నెల్లూరుకే సంభవించలేదుగదా!

—కొరవ 7 పేజీలో

ఓట్ల వివరం

ఒంగోలు పార్లమెంట్ స్థానానికి సంబంధించి శాసనసభా నియోజకవర్గాలవారీ ఓట్లవివరం ఇది-

	తె. దే.	కాం. ఐ.
ఒంగోలు	47578	48164
సంతనూతలపాడు	49487	42974
కందుకూరు	38718	40941
కనిగిరి	46490	36723
కొండపి	39326	34064
ఉదయగిరి	34064	28146
కావలి	38085	39207

మిత్రపక్షాల సాయమే తె.దే.విజయాన్ని సాధ్యంచేసింది!

కనిగిరి వులా? బెజవాడ దెబ్బలా? ఎవరిది గెలుపు? అని ఒంగోలు నియోజకవర్గాన్ని పమీక్షిస్తూ ఎలక్షన్ ప్రారంభరోజుల్లో వ్రాశాము. కాని తర్వాత రోజు రోజుకి కాంగ్రెస్ పరిస్థితి మెరుగైనట్టు అనిపించినా, చివరివారంలోకాస్త ఓటర్ల ని వినబడింది. కాని కాంగ్రెస్ మెజారిటీ తగ్గిపోవచ్చు ననుకున్నాముకాని, ఓటమి సంభవిస్తుందని పూహించలేదు. పాపిరెడ్డి గారి అదృష్టం చివర్న విజయం ఆయన్నే వరించింది. పులి వెంకట రెడ్డిని దురదృష్టవంతుడనడానికి, కాంగ్రెస్ అభ్యర్థుల్లో 84 మందినీ అదృష్టహీనులనవలసిందేగదా!

గతపర్యాయం, జనత, లోక్‌దళ్

ఒంగోలు

పార్టీలు ప్రతిపక్షంగా పోటీచేసినా, ఏడు శాసనసభస్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థికే మెజారిటీ వచ్చింది, ఈసారి సంతనూతలపాడు, కనిగిరి, కొండపి, ఉదయగిరి సీట్లలో తెలుగుదేశంకు 22,481 మెజారిటీరాగా; ఒంగోలు, కందుకూరు, కావలి స్థానాల్లో కాంగ్రెస్‌కు 3066 ఓట్లు మాత్రం అధికంగా వచ్చాయి, గతపర్యాయం లక్షయాభై వేల ఓట్ల మెజారిటీతో గెల్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఈసారి పద్దెనిమిదివేలఓట్ల తేడాతో ఓడిపోయాడు.

గతపర్యాయం మెజారిటీ కాంగ్రెస్‌దే అయినా; పోటీచేసిన ప్రతిపక్షం రెంటికీ ఓట్లిచ్చిన కొండపి, సంతనూతలపాడు, కనిగిరివంటిచోట్ల ఈసారి తెలుగుదేశం అభ్యర్థికి ఇంకా ఎక్కువ ఓట్లురావడం చూస్తే తెలుగుదేశానికి మిత్రపక్షాలు. అందులో ముఖ్యంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీల సహాయ సహకారాలు పూర్తిగా అందాయా అనిపిస్తున్నది. అవిలువాటివల్లనే తెలుగుదేశం అభ్యర్థి తక్కువ మెజారిటీతో అయినా గెలువగలిగాడా అనిపిస్తుంది, రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల ఓటింగు సరళి పరిశీలిస్తే కాం

—కొరవ 8వ పేజీలో

తిరుపతి: సూళ్లూరుపేటే సగం దెబ్బ!

అన్నీ కారుమారవుతుంటే తిరుపతి మాత్రం తిరగబడకుండా ఉండడానికి ఏడుకొండలవాడేమైనా కాంగ్రెస్ ఐ అభిమాని? అన్నిటితోపాటు ఓడిపోయింది, ఆ పోవడంకూడా చిన్నగా కాదు; దాదాపు 35 వేల ఓట్ల తేడాతో ఘనంగా పోయింది. తెలుగుదేశం చింతా మోహన్‌కు 3,18,467 ఓట్లు రాగా, కాంగ్రెస్ ఐ పసల పెంచలయ్యకు 2,83,696 ఓట్లు వచ్చాయి. తేడా 34,771.

తెలుగుదేశం విజయానికి సగం కారణం సూళ్లూరుపేట శాసనసభా నియోజకవర్గం, గడ్డ తిరిగిపోయే మెజారిటీ. 19,937, మరెక్కడా సంబంధించిన పదకొండు అసెంబ్లీ విభాగాలలో మరెక్కడా తెలుగుదేశానికి ఇంత మెజారిటీ రాలేదు, అధిక్యతవుంటే వుండవచ్చు కానీ, కాంగ్రెస్ మరీ ఇంత వెనకబడి పోవడానికి అభ్యర్థితోపాటు, స్థానిక నాయకులవలనే వారికూడా కారణమే: పెంచలయ్య సూళ్ళూరుపేటను పట్టిచుకోలేదట, చాలా పార్టీ తరుపు పోనేలేదట, కార్యకర్తలుకూడా గెలిచేస్తాం లెమ్మనే ధీమాతో లాడ్జీల్లో తాన్నారంగా ఉన్నట్టున్నారు. తెలుగుదేశం తరపున ప్రచారం ముమ్మరంగా జరగడం, చివరిరోజున ఎన్. టి. రామారావు ప్రత్యేకంగా సూళ్ళూరుపేట వచ్చిపోవడంతో గాలి అటుమళ్ళినట్టుంది;

సూళ్ళూరుపేట తర్వాత, తెలుగుదేశానికి బాగా ఉపయోగించిందిపుత్తూరు 12262

—కొరవ 8వ పేజీలో

తిరుపతి ఓటతీరు

అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా తిరుపతి ఓట్లు ఇవి-

	తె.దే.	కాం. ఐ
తిరుపతి	42003	46566
కాళహస్తి	49707	40238
సత్యవేడు	44054	44797
నగరి	44813	40669
పుత్తూరు	47532	35270
వెంకటగిరి	42808	30541
సూళ్ళూరుపేట	47517	27580

నెల్లూరు ముచ్చట్లు

విలాత్మకుడు

వర్షం

వారంరోజులుగా ఈ రోజే సూర్య భగవానుని దర్శనం. పగలుకూడా మబ్బులతో చీకటి, చలి, వర్షం ముక్కోటిరోజు ఉంతరోతగా వాన.

ఈ రోజుల్లో పష్టానికి తప్ప లాభానికి వాన రావటంలేదు. ఈ అకాల వర్షం వల్ల ముఖ్యంగా కిర్రు పొట్టమీద, వెన్ను తీస్తున్న మొలగొలుకుకు నష్టం. ఆ నష్టాన్ని ఎవ్వరూ అంచనా వెయ్యలేరు. గింజ గట్టిపడి, పదిరోజుల్లో కోతకు వచ్చే మొలగొలుకుకు పెద్ద పిరువు. గింజ రాదను ప్రమాదం పుంతవచ్చు నంటున్నారు.

వ్యవసాయశాఖవారి అభిప్రాయం ప్రకారం ఇంత వేటికి అంతనష్టం వున్నట్లులేదు. పొగాకు సాగైన ప్రారే కాలంలో వర్షం తక్కువటం, హైబ్రిడ్ పత్తివపు పొన్నకు తప్ప కొన్ని పైరుకు నష్టంలేదు. ఈపాటికే వేసిన వేరు సెనగకు నష్టంలేదు. పదును ఎక్కువైనందు వల్ల వేయాల్సిన వేరుసెనగ వేత ఆలస్య మవుతుంది మిరపచెట్లకు నష్టమంటు న్నారు.

ఈ వర్షంవల్ల ఒక లాభంకూడా లేక పోలేదు. మొన్న తుఫానుకు కట్టలుతెగి లింగల లు నిర్మించిన చెరువులో నీరునిల్వ సాగుకు పుపయోగపడుతాయి. ఈ అకాలవర్షపు లాభనష్టాలు ఇవి!

చలి

చలి విపరీతంగా వుంది. రాత్రిళ్ళు వరేసరి; పగలుకూడా చలి జాస్తిగా ఉంది. ఈవారంలో ఉష్ణోగ్రత ఎన్నడూ లేనంత తక్కువకు పడిపోయింది. వివరాలు చూడండి–

	రోజులో అతిఎక్కువ	రోజులో అతితక్కువ
29 తేది	81 డిగ్రీ	75 డిగ్రీ
30 తేది	83 ,,	73 ,,
31 తేది	93 ,,	74 ,,
1 తేది	77 ,,	73 ,,
2 తేది	77 ,,	72 ,,
3 తేది	77 ,,	71 ,,
4 తేది	—	71 ,,

మంత్రి

ఆర్థికమంత్రి శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి ఈ ఉదయం (4 తేది) నెల్లూరు వచ్చారు ఈరోజు రేపు కోవూరు సమితిలో పర్యటిస్తారు. 6 తేది ఆత్మకూరు, పొదలకూరు, వెంకటాచలం; రాత్రి హైదరాబాదు ప్రయాణం.

కోవూరు పర్యటన ధన్యవాదాలుచెప్ప డానికా శాసనసభ ఎన్నికల ప్రచార ప్రారంభోత్సవమా?

డాక్టరేట్

ఎస్. వి. యూనివర్శిటీ రాజకీయ శాస్త్ర అధ్యాపకుడు శ్రీ ఎస్ హెచ్. సీతారామశర్మ 1957-67 మధ్య నెల్లూరుజిల్లా రాజకీయాలు, ఎలక్షన్లమీద

పరిశోధనచేసి పిహెచ్ డి పొందారు ముఖ్యంగా ఎ. సి. సుబ్బారెడ్డి రాజకీయ జీవితంమీద, ఎన్నికల నిర్వహణ తీరు మీద శర్మగారు చక్కని విశ్లేషణతో పరిశోధన చేశారు.

సీతారామశర్మ నెల్లూరీయుడు ఆయనకు మా అభినందనలు.

కావలివద్ద లక్షల్లో స్మగ్లింగ్– ఒక లారీ పట్టుబడింది!

లక్షలు ఖరీదుచేసే ఎలక్ట్రానిక్ వస్తువుల స్మగుల్ చేస్తున్న ముఠా ఒకటి కావలి వద్ద పాప 1 తేది పట్టుబడింది. చాలా చిత్రంగా బయటపడింది ఆ వ్యాపారం. ముంగమూరువద్ద ఒకలారీ వాగులో పడిందట. ఆ లారీలో పైన టెంకాయలు; లోపల విదేశవస్త్రాలు సీడియో సెట్లు, ట్రాన్సిస్టర్లు, టేప్ రికార్డర్లుపట. వాగులో టెంకాయలు తేలి పోగా. ఈ దొంగసరుకు బయటపడ్డ ట్లంది ఈవిషయం కావలి తాసిల్దారు శ్రీ టి. పార్థసారథి సెంట్రల్ ఎక్సైజ్ అధికారులకు తెలియజేశారట సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ కె. వెంకయ్య నాయుడు తదితర అధికారులు దర్యాప్తు జరిపేవరికి దీనివెనక పెద్దముఠా వున్నట్లు తేలిందట.

దీంతోపాటు టెంకాయచెట్లపాలెంవద్ద దాదాపు రు 10 లక్షలు ఖరీదుచేసే సరుకును సెంట్రల్ ఎక్సైజ్ శాఖవారు పట్టుకొన్నారట.

కావలివద్ద టెంకాయచెట్లపాలెం, అన్నగారిపాలెంమధ్య ఇటీవలొక పడవ ఈ సరుకులిన్ని దింపిపోయిందట. సింగపూరుకుచెందిన పెద్దముఠా ఈ స్మగ్లింగ్ వ్యాపారం సాగిస్తున్న ట్టున్నారు. మద్రాసుకు టెంకాయలు సరఫరాచేస్తున్నట్లు నటిస్తూ, ఈ వస్తువులన్నీ చేరవేయాలని వాళ్ళ పథకం. ఐతే అనుకోకుండా, ప్రవహించే ముంగమూరువద్ద లారీ వాగులోపడటంతో బండారం బయటపడిపోయింది. లారీ కార, ఒక కారు, వ్యాన్‌కూడా స్వాధీనం చేసుకున్నారట పీళ్ళకు. అవి పట్టుబడ్డాయి.

ఈ స్మగ్లర్లలో ఆంథోనీ పిళ్లై అనే అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకొనే సరికి, అతను తప్పించుకు వెళ్ళగలిగినట్లు న్నారు. బాలన్ అనే మద్రాసీయుడు తనను, మరొకముగ్గురి ఈస్మగ్లింగ్‌కు పురమాయించారని సింగపూరు నుంచి వచ్చిన పడవలోనుంచి టెంకాయచెట్ల పాలెం దగ్గర దింపిన సరుకు బండికెక్కించారట. వీరికాపురం లక్ష్మీపురంలో నెల రు 700 బాడుగకు అద్దె కిసుకున్నారట ఇంట్లో

–తరువాయి 7 వ పేజీలో

ఫైనాన్స్ కార్పొరేషన్ పురానా మోసం!

సుబేదారుపేటలో పూర్వాలిస్కెట్ ఫ్యాక్టరీ ప్రక్కనే క్యాథలిక్ ఫైనాన్స్ కార్పొరేషనంటూ పెద్ద బోర్డు కనపడు తుంది చూశారా? అది ఫస్టుక్లాసైన టోపీ వేసింది జనానికి!

ఆరు నెలల క్రిందట జార్జి కుట్టుంగల్ (40) అనే కేరళీయుడు దర్జాగా ప్రారంభించాడీ ఫైనాన్స్ కార్పొరేషన్. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి చేతనే ప్రారంభోత్సవం చేయించి పెద్ద హంగామా చేశాడు. ప్రారంభోత్సవం చేయడానికి గోపాలరెడ్డిగారు సందేహిస్తే కేరళ ముఖ్యమంత్రి కరుణాకరన్ ప్రారంభోత్సవం చేసి, బొమ్మలున్న పత్రికలుచూపి నమ్మించారట. సంగుడు ఉద్యోగుల్ని పెట్టుకొని చీట్ల వ్యాపారం పటాపంచా సాగించడం ప్రారంభించాడు దాతాపుంది పదుగు. ఇంకా పైబు కట్టారట. అదిగాక, కేరళలో ఉద్యోగాలిప్పిస్తానని నమ్మబలికి 22 మంది నుంచి తలా వెయ్యి, రెండువేలు వసూలు చేశారట.

అంతే; ఒక శుభోదయాన జెండా పీకేసి అతడు తెలియకుండా పరారయి పోయాడు. అతనికి జోసఫ్ అనే తమ్ముడు కూడానట. ఇద్దరూ తమతో కొల్లగొట్టిన ఈ కార్పొరేషనుకు దేశమంతటా శాఖ

ఉత్తరక్రియలు

మా ఇంటి జ్యోతి

శ్రీ నూతలపాటి వెంకటసుబ్బయ్యనాయుడుగారు

B. A., B. L.,

పార్ట్‌నరు : ఇండియా అగ్రికల్చరు & ఫర్టిలైజర్సు కార్పొరేషన్, నెల్లూరు-2.

26-12-84 తేది ఆకస్మికంగా స్వర్గస్థులైనారు.

వారి పెద్దకర్మ

9-1-1985 తేది బుధవారం మా స్వగ్రామం చేవూరు (వయా కావలి)లో జరుగును

భార్య : నూతలపాటి లలితమ్మ

కుమారులు : నూతలపాటి వెంకటసాయిశివప్రసాదు రవికుమార్, శ్రీకృష్ణ

కోడలు : నూతలపాటి పద్మప్రియ.

ప్రకటన

ఇందుకూరుపేట తాలూకా పొట్లపూడి వాస్తవ్యుడు తూపిలి నరసయ్య కుమారుడు చిన్నమస్తానయ్య చేయు ప్రకటన–

నా భార్య సరసమ్మ 6-11-84 తేది ప్రాతఃపూర్వకముగా నాకు విడాకులిస్తూ, మా మగబిడ్డను నాకు అప్పగిస్తూ, నాతో కాని, నా ఆస్తితోకాని పూర్తిగా తెగతెంపులు చేసికొని వెళ్ళిపోయినది, కావున ఆమెకు నాతో కాని, నా ఆస్తిపాస్తులతో గాని, ఇతర ఏవిధంగాగాని సంబంధం లేదని ఇందుమూలముగా తెలియజేయు చున్నాను.

తూపిలి చినమస్తానయ్య

పొట్లపూడి

జిల్లావార్తలు ✱✱

...లి దొంగతనాలు

కావలి దొంగల రాజ్యమై ఉన్నట్టుంది. మొన్న 1 తేది రాత్రి పాత పూరులో కో ఆపరేటివ్ ఆడిటింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరిరావు ఇంట్లో దొంగలుపడి బీరువాపై పగలగొట్టి ఏడు నవర్ల నగలు, రు 4 వేల ఖరీదుచేసే పెండిసామాను, రు 500లు డబ్బు దోచుకు పోయారట.

29 తేదీ రాత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ (?) రామానుజయ్య అనే వ్యక్తి గుమాస్తా ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లో బీరువాలోని రు 30 వేల ఖరీదుచేసే నగలు, రు 2000 లు దోచుకు పోయారట. తెల్లవారేదాకా ఇంటివారికి ఈ విషయమే తెలియలేదట. అంత నైపుణ్యంగా చేశారు దొంగతనం.

ఇకసే చిమ్మ చీకటి, పైగా వీధి దీపాలు వెలగవు. దొంగలకు ఇంతకంటే అనుకూల వాతావరణం ఏమి వుంటుంది?

ముత్తుకూరు చెరువు దుస్థితి

ముత్తుకూరు పెద్ద చెరువు అధ్వాన్నంగా వుందని; దాని ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులంటున్నారు. ఈ చెరువు కింద దాదాపు వెయ్యి ఎకరాల ఆయకట్టు వుందట. తుపానుకు చెరువుకూడా బాగా దెబ్బతిన్నదని; మంత్రి శ్రీనివాసులరెడ్డి గారు తమ గ్రామానికి వచ్చినప్పుడు ఈ చెరువు దుస్థితిని గూర్చి విన్నవించుకున్నా మని; దాని ఆయనింకదాకా ఏమీ పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. ముత్తుకూరు పంచాయితీ చిన్న రైతులు "మాకు ప్రాణంతో సమానమైన ఈ చెరువును బాగుచేయించి మమ్మల్ని ఆదుకోండి" అని రాస్తున్నారు.

తుపానుకు దెబ్బతిన్న చెరువు మరమ్మతులపై ఎస్. ఇ. గారు చాలా శ్రద్ధవహిస్తున్నట్టున్నారు. ఆయన ఈ ముత్తుకూరు రైతులగోడుకూడా ఆలకించి సహాయం చేస్తారని ఆశిస్తున్నాము.

పల్లెమూల కలరాచావులు!

కాకాడు కాలూకా పల్లెమూలకు బస్సు పోవడంలేదట. బస్సు వుంది, కానీ తుపానువల్ల రోడ్డు సరిగా లేకపోవడంతో అలస్యం వల్లిపేటదాకానే వెళ్తున్నదట. పల్లెమూలకు అక్కడదిగి రెండు కిలోమీటర్లు నడవాలి.

పల్లెమూలలో కలరావల్ల ఐదుమంది చనిపోయారట. రోడ్డు సౌకర్యం లేకపోవడంవల్ల వారిని సకాలంలో హాస్పిటల్‌కు తీసుకుపోలేకపోయారట. ముఖ్యంగా గిరిజనులు భయపడిపోయి ఇతర గ్రామాలకు వలసవెళుతున్నారని గ్రామస్థులు తెలియజేస్తున్నారు.

—

లక్కలలో స్మగ్లింగ్–
(8 వ పేజీ తరువాయి)

పాకెట్లపై పన్ను దింపుకొని. లారీలో వ్యాపారులు మద్రాసుకు చేరవేయుకుంటామని అతను చెప్పాడట. దాకాకూడా కావలిలోనే ఒక లాడ్జిలోవుంటూ ఈ తతంగమంతా నడిపించాడట. ఎప్పుడు ఆదివారం రాత్రి లారీకి ప్రమాదం జరిగిందని తెలియగానే అతను పరారైనట్టున్నాడు.

మొత్తమ్మీద ఇప్పుడు కొరకరానికొయ్యైన విదేశీ వస్తువులు (?) చాలా వున్నట్టుంది. సింగపూర్ వగైరా ప్రాంతాలనుంచి ఈ గడ్డ ఎలక్ట్రానిక్ వస్తువులు పడవల్లో వేసుకొచ్చి, వెంకాయచెట్లపాళెం వంటి సముద్రతీర ప్రాంతాలలో దింపుకొని, అక్కడనుంచి లారీల్లో మద్రాసుకు చేరవేస్తున్నారు. ఇది ఎంతకాలంగా సాగుతుందో తెలియదు. ఎన్ని లక్షల పన్ను నష్టం అవుతుందో తెలియదు. పట్టుబడిన ఎక్కువ భాగం జపాను గుడ్డలట. మొత్తం దాదాపు 12 లక్షలవరకు లట, ఇంకా దొరకాల్సింది చాలా వుందంటున్నారు.

నెల్లూరు ముచ్చట్లు
(6 వ పేజీ తరువాయి)

సామాను గిమాను ఏమీ వుండేదికాదట. అడిగితే, ఇదుగో రాబోతుంది. రెండు లక్షలు ఖరీదుచేసే కారుకూడా వస్తూందని చెప్పేవాడట. అఖరుకు రెండునెలలు గడువు ఇచ్చినా పని జరగకపోవటంతో మాయమై పోయాడు.

అభినందన

సమాచార పౌరసంబంధశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎం. చంద్రశేఖరయ్య ప్రమోషన్‌మీద ఒంగోలు డిప్యూటీ డైరెక్టరయ్యారు. చంద్రశేఖరయ్య నెల్లూరీయుడు, ఇక్కడ డి. పి. ఆర్. ఓ.గా ఏడేళ్ళు పనిచేసినవాడు. ఆయనకు మా అభినందనలు.

మరణం

నెల్లూరు పారిశ్రామికవేత్త, న్యాయవాది శ్రీ నూతలపాటి వెంకటసుబ్బయ్య (49) 26 తేది మరణించారు. ఈయన వ్యవసాయం కందుకూరు తాలూకా చేవూరు. కొంతకాలం కావలి, కందుకూరుల్లో లాయరుగా ప్రాక్టీసుచేసి, పన్నెండేళ్ళ కిందట నెల్లూరులో సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్యాక్టరీ స్థాపించి స్థిరపడ్డారు. వ్యక్తిగా సౌమ్యుడు. ఎల్లమోతుల చెంచురామానాయుడుగారి తోడల్లుడు. భార్య, ముగ్గురు కుమారులున్నారు.

నెల్లూరు స్థానం
(5 వ పేజీ తరువాయి)

ప్రకాశం, కృష్ణ ప్రభృతుల సభలు జరిగిన విజయవాడ, విశాఖపట్టణం, ఒంగోలు వగైరా అనేకచోట్ల కాంగ్రెస్ పరాజయం పొందిందిగదా? అయితే పైలోపాలు లేకుంటే, కాంగ్రెస్ కార్యకర్తలు పకడ్బందీ పనిచేసివుంటే తేడా ఏమైనా వుండేదికాదు; తక్కువగా వుండేదని మాత్రం చెప్పవచ్చు.

ఓటర్లలిస్టువల్ల కాంగ్రెస్ చాల ఓట్లు పోగొట్టుకోవలసి వచ్చింది. నెల్లూరు వంటి టవున్లలో వీధులకు వీధులే ఎగిరిపోయాయని చెప్తున్నారు; బలహీనవర్గాల వారుండే కాలనీలలో వందల సంఖ్యలో పేర్లు మాయమయ్యాయంటున్నారు. పల్లెల్లో అయితే హరిజనాది పేదవర్గాల ఓట్లే అదృశ్యమయ్యాయి. ఓటర్ల లిస్టులు ఇంత అధ్వాన్నంగా ఎందుకు తయారయ్యాయి? ఇందులో దురుద్దేశ్యం కుట్ర ఏమైనా వుందా? దీనికి బాధ్యులెవరు? ఇది ఒక్క నెల్లూరు సమస్య కాదు; రాష్ట్రవ్యాప్తమైన సమస్యగా వున్నట్టుంది. ఏమైనా ఈ అధ్వాన్నపు ఓటర్ల లిస్టులకు కారణమేమో, కారకులెవరో న్యాయవిచారణ జరిపించడం అవసరం. ఈ ఓటర్ల లిస్టులతో రేపు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగితే నష్టపోయేది ఎవరో గుర్తించకుండా ముందే జాగ్రత్తపడడం అవసరం.

ఈసారి కాంగ్రెస్‌కు ఓట్లు ఎక్కువగా లభించింది. మహిళలు, యువకులు ఇందిరమ్మ చనిపోయినదానికి తీవ్రంగా కదిలిపోయి ఓటు వేశారని అనిపిస్తుంది; 1983లో వలె వారు అధిక సంఖ్యలో పోలింగుకు రాలేదు. రాష్ట్రానికి దగ్గరలేకుండా, చదువుకోవడానికి అవకాశం లేకుండా రామారావు చేతులో నిర్లక్ష్యం చేయబడిన రైతు ఓటువేసే సమయంలో అదాటుకు మరలిపోయారు. రామారావు సేషాలను, తెలుగుదేశం పిలుపులను ఏవగించుకున్న విద్యాధికులు, మేధావులు వ్యతిరేకత ఓట్లలో పూర్తిగా ప్రతిఫలించలేదని అనిపిస్తుంది. హరిజనులు, ముస్లిములు మాత్రం పెద్దగా చీలికలేకుండా కాంగ్రెసుకు వేశారు. ఈవిధంగా కాంగ్రెస్ రాజకీయంగా, సానుభూతిపరంగా అందిన ఓట్లసంఖ్య రాలేదు. తనకు పడిన ఓట్లనుకూడా కాంగ్రెస్ కట్టుదిట్టంగా దక్కించుకోలేకపోయింది. సినిమా గ్లామర్, పార్టీ-గ్రామకక్షల ఓట్లు మొత్తంగా తెలుగుదేశానికి పడ్డాయి. అంతేకాదు కమ్యూనిస్టులు, బిజెపి ఓట్లు తెలుగుదేశం విజయానికి కీలకమయ్యాయి. అదేకాదు అంతకుముందు గంగాధరం వెరమల్లిన దబ్బాక, చివరి నిముషంలో శ్రీ మహేంద్ర అందరికీ పదవులు అందించి గవరం ఆ పార్టీకి పోలింగులో ఎసలేక కరిపించింది.

గమనార్హమైన మరొక విశేషం. మేకప్ మార్చి కుక్రవేషంలో రామారావుగారు సత్రాజకీయ వినోదకారు; వ్యక్తిగత స్పర్థలు, పక్షద్వేషాలమాని సమైక్యభావంతో తమమధ్య పిలవని కాంగ్రెస్ సాధించలేకపోయారు! ఏమైనా ఈపాఠాలు రేపు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు వుపయోగపడాలి!

శ్రద్ధాంజలి

నా తమ్ముడు

రామిశెట్టి లక్ష్మీనరసింహం

24-12-84 తేది పరమపదించినారు. ఆయన ఆత్మకు శాంతి కలుగజేయ మని దేవుని ప్రార్థిస్తున్నాము.

రామిశెట్టి కొండయ్య

మరియు కుటుంబ సభ్యులు

కోవూరు.

అశ్రుతర్పణం

మా శ్రేయోభిలాషి, మాకు అత్యంత ఆప్తుడు, మా వియ్యంకుడు,

శ్రీ నూతలపాటి వెంకటసుబ్బయ్యనాయుడుగారు

B.A., B.L.

Partner : INDIA OILS & FERTILISERS CORPORATION NELLORE.

26-12-84 తేది అకాలంగా మమ్మువీడి స్వర్గస్థులైరి.

వారు లేనిలోటు మాకు పూరించలేనిది. వారికి

దైవసాన్నిధ్యంలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ,

ఇందుకూరుపేట

–జొన్నలగడ్డ మాధవరావు

,, లక్ష్మికుమారి

,, రమణరావు

శివారెడ్డి పద్యాలు

సైకిలు రామన్న

ఆంధ్రలోవకెల్పు హస్తానికివిచ్చి
పురవద్యారావి బుంగ!యా లో
ఎన్నా వకు ఆంధ్ర, ఎంటిగొవ్వ మెజార్టి
త్రైత్ర్య కాంగిరెసుకు హస్తమునకు.

వద్దుకే నోతి హస్తాదులాకారు
త్రిండివండినవారు కీరా దు
తెలుగుదాల్ర్రజలకు తంకాదు రిపించి
మనలోమాట జర్జిపట్టమైంది.

సైకిలెక్కి ఢిల్లి సొక్సిన ఆమదిఘడ
రాజీవుని రాయరాష్ట్రమేత,
ఆకసైవకొంత హ ద్దువట్టుంది ది
ఎక్కువైతె చెత్త పేరిగూడ

మూగ్కోటి పేరేడు రా
మొక్కలైన కాంగిరేస్ను ఓడగొట్టుట
దెక్కడి మాటరి, హస్తము
తెక్కతెవరలోకు ఎవరు గేసేరేండి.

తెలుగువారు చెప్పదింది కాంగ్రెసంటె
ఆంధ్రరాష్ట్రమునకు అప్రతిష్ఠ
అని వరాభవమ్ము యిది పెద్ద తలవంపు
సిగ్గులేదు! కారదిన్నతనము!

రాజీవగాంధి

ఇందియాప్రధాని పీవన్న పత్రవార్త
పత్రికల్లోజూచి పరవశించ
ఫోర్పి గంతులేశ, పూరూర రాజీవ
సీదెరూట ఎవరినోటకట్న!

ఎన్నికల్లో లేక ఏమార్టా ఏటార్టా
ఫలితమంటు రాత్రిరగం వాకాడె
దిగులు తివికి తూరుడినబుద్ధిగనురా
జేసి తెనెతెవమ్మలోవ యూపే!

తెల్లి బులదితమ్ము రా సి అలోకు
పాటుటీర్పు యుంతా పాతక ముఠో
గమతితెక్కెదవు గాలని దీపమ్ము
ప్రమ్మ తీప్స యూరు బల్లె రై!

చెప్పానే రా పేరాజేసింత వా తెగ్గ
నాడు ఎన్నికల్లో కట్టువాజా!
మారి గోంచిరావి పనీ ఐతి యూరవ్వ
అన్నివోట్లు నెప్పు హస్తమునకె!

ఒంగోలు ఎన్నిక

(6 పేజీ కొరవ)

గ్రెస్‌కు అనుకూలంగా వుంది. ఒంగోలులో కాంగ్రెస్‌కి ఆ డివిజంలో ఓట్లు బునా మెజారిటీ వచ్చాయంటే ఒక్కోఓట్లు ఎక్కువగా వేంకటదేమే కారణమని పరిశీలకుల అభిప్రాయం. కావలిలో, అంతకు రెట్టింపుగా కందుకూరులో కాంగ్రెసుకు ఓట్లువచ్చాయంటే అక్కడ యానాదిరెడ్డి, అక్కడ ఆదినారాయణ రెడ్డి తదితర కాంగ్రెసు వాదులు గట్టిగా కృషిచేయబట్టేనని పరిశీలకుల అభిప్రాయం. ఉదయగిరిలో తెలుగుదేశం అభ్యర్థులు కాంగ్రెస్‌లో చేరారు; కాని అప్రభావం ఓట్లలో కనపడలేదు. ఉదయగిరిలో తిరువతినాయుడు, వర్మా వెంకయ్యనాయుడు ప్రత్యర్థులు చేశారు. పైగా వెంకటరెడ్డిగారికి అది స్వస్థానం కాని అక్కడకూడా వెనుకబడ్డారు.

అభ్యర్థులిద్దరూ ఒకే కులానికి చెందినవారైనందువల్ల కులతత్వకంటే, మిత్రపక్షం సహాయంవల్లనే తెలుగుదేశం అభ్యర్థి గెలుపు సాధ్యమైవుండాలి.

తిరుపతి ఎన్నిక

(6 వ పేజీ కొరవ)

ఓట్ల మెజారిటీ వచ్చింది. కాళహస్తిలో అన్నివర్గాలూ ఐక్యంగా పని చేస్తున్నాయని అన్నారు కాని, అక్కడా తెలుగుదేశం 9471 ఓట్ల అధికంగా సాధించగలిగింది. కడప తెలుగుదేశం దిక్కులేనిదిగా వుండిని ఉత్తమ్మ వెంకటగిరిలోకూడా 3262 ఓట్ల మెజారిటీ రావడం ఆశ్చర్యంగానే ఉంది.

కాంగ్రెసుకి నగరిలో 4858 ఓట్లు, సత్యవేడులో మాత్రమే 743 ఓట్లు అధికంగారాగా, తిరుపతిలో మాత్రం 4588 ఓట్లు మెజారిటీ వచ్చింది. 25 తేదీన ఎన్నికల ప్రచారానికి గమన్న మించిపోయిన తర్వాతకూడా రామారావు గారు ఊరేగింపుగా నగరంలో ప్రచారం సాగించినా, కాంగ్రెస్‌కే మెజారిటీ వచ్చిందంటే ఏమి అర్థం చేసుకోవాలి?

వెంకటగిరి రాజాగారు రాత్రికిరాత్రి తెలుగుదేశం జెండా క్రింద చేరినట్లు పడటి;

మొత్తంమ్మీద తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం 63 శాతం ఓట్లు తెచ్చుకోగా, కాంగ్రెస్ ఐకి 37 శాతం వచ్చాయి.

మారు అనిపించేదేమిటంటే, నిర్లక్ష్యం వల్ల తిరుపతిని పోగొట్టుకున్నారేమోనని!

మేము-మీరు

(3 పేజీ కొరవ)

కేంద్రమంత్రులు అర్జునా ఈ ఎన్నికల్లో ఓడిపోయారంటే, అంతకంటే అవమానం మరొకటుంటుందా? వెంగళ్ వు, అంజయ్య, తంగాగర్లనంటి కొందరు నాయకులు గెలవగల్గారంటే అది పార్టీ బలం కాదు; వ్యక్తిగతంగా వారి పేరుప్రతిష్ఠల వల్లనే గెల్చారు.

ఇకమీదటైనా కాంగ్రెస్ పెద్దలు చిత్తశుద్ధితో వ్యవహరించకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పుట్టగతులుండవు ఇందులో భాగంగా 'జమీందారైతు' తనవంతు బాధ్యతగా తనపూర్వోన్నత స్థితిని అందుకోడానికి ప్రయత్నించాలి.

మద్రాసు — ఎ. ఆర్. రెడ్డి

పంచాంగం

పూర్వాషాఢకార్తె

10–1–1985 శేరి పగలు 11–48 గంటలవరకు పూర్వాషాఢకార్తె వుంటుంది

జనవరి తిథులు

5 శని త్రయోదశి ఉ. 7-26 గం.వ.
6 ఆది చతుర్దశి ఉ. 7-40 గం.వ.
7 సోమ పూర్ణిమ ఉ. 7-33 గం.వ.
8 మంగళ బహుళ పాడ్యమి ఉ. 7-00 గం.వ;
విదియ ఉ. 6-20 గం.వ.
9 బుధ తదియ తె. 4-33 గం.వ.
10 గురు చవితి రా. 2-46 గం.వ.
11 శుక్ర పంచమి రా. 12-38 గం.వ.

— విస్సాగర్ల వేంకటేశ్వరశాస్త్రి

స్టిల్స్‌లో దృశ్యం సినిమాలో లేకుంటే...?

ప్రేక్షకుల్ని ఆకర్షించడానికి ఏవేవో ఫొటోగ్రాఫ్స్ అంటూ చూపి తెరమీద ఎన్ని చిత్రీకరించకపోయినా అన్ని స్టిల్స్ తెరమీద కూడా రావాలి కదా. మాయ మాటల ద్వారా అమాయకుల్ని మోసం చేసే పాలకులు ఒక్క హీరోలు మాత్రమే కదు. మూవీ స్టిల్ తెరమీద కూడా అన్న దానికి అనేకమైన రుజువులు ఈమధ్య వస్తున్న స్టిల్స్ పబ్లిసిటీ ద్వారా చూపించవచ్చును.

హీరోలూ తెరమీద ఇలాంటి స్టిల్స్‌లో ఒక్కటీ సినిమాలో కనిపించదు. అంతేగాక ఆ కొత్తవారు (ముఖ్యంగా హీరోలు) మనను ప్లాను వేయబడరు. సూపర్ మేనలాగా భూమికి ఆకాశానికి మధ్య వేలాడుతూ వుంటారు. పోలీసుల్లో పోలీసుల్ని ఫోటోలో ఫోటోగ్రాఫ్ ఫోటో ట్రిక్స్ వుంటాయి. ఈ ట్రిక్కులతో "కిక్కు" కలిగిస్తున్న జనం తెలుసు కోలేరు.

ఈ కోవకి చెందిన చిత్రమే "అర్ధరాత్రి హత్యలు". అదెంత బీభత్సరస భయానక చిత్రమో దాని స్టిల్స్ పబ్లిసిటీ చెబుతుంది.

"ఎక్కడ చూసినా 'హత్య హత్య హత్య'- నగరంలో గందరగోళం. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకే కన్నెపిల్లల హత్య- ఇవి పాలకులు పున్నామ నరకంలో నేరం చేస్తున్నవా? ఒకమూలా వరుసగా సాగుతున్న హత్యలా? ఈ హత్యలకు బాధ్యులైన హంతకులెవరు?

—కొనవ 10వ పేజీలో

'అర్ధరాత్రి హత్యలు' లో భయానక దృశ్యం

రాజకీయాలకు అక్కినేని 'దూరం దూరం'!

డిసెంబరు 16 తేదీ మద్రాసులో స్వామి శంకరదాస్ ఆడిటోరియంలో ఘంటసాల సంస్మరణ - సకల గాయక సంగీత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉయనోరా టి. వి. వారి

కాకతాల

సహకారంతో మద్రాసు తెలుగు సంగీత అకాడమీ సమర్పించింది.

4 గంటలకు ప్రారంభమయ్యే యీ కార్యక్రమానికి జనం 2 గంటల నుంచే రావడం ప్రారంభించారు. వచ్చినవారంతా ఆహ్వానితులున్నవారే. ఒక ఆహ్వానం మీద "ఇద్దరికి" అనుమతిస్తామని నిర్వాహకులు ముద్రించారు. అనవసరంగా జనం వచ్చారు. వస్తున్న జనాన్ని చూచి గేటుకి అవతల్నుంచి మూసేసి తమ దృష్టిలో వి.ఐ.పి.లు అనువారిని మాత్రమే లోపలికి పిల్చి, మిగిలినవారిని బయట వుంచేట్టుగా నిర్వాహకులు ఒక జల్లెడ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. పాపం యీ జల్లించడంలో చాలామంది వి.ఐ.పి.లు కూడా మిగిలిపోయారు. పెద్దమనుషులు తలొంచుకుని యింటి మొహం పట్టారు. హక్కులకోసం పోరాడే తత్వంవున్న చిన్నమనుషులు గొడవపడ్డారు. ఈ చిన్నమనుషులమీద నిర్వాహక పెద్దలు గుద్దులివ్వులు జరిగి చిన్నసైజు యుద్ధమే జరిగింది. చివరికి బయట కుర్చీ వేశారు.

ఓ పునాదుల ప్రదర్శనలో
?తకు బెదరయిన
అనూరాధ-'టెరర్'లో

టి టి డి స్పెషల్ ఆఫీసర్ యీ కార్యక్రమ సంస్థకు ప్రతినిధిగా పరిచయ వాక్యాలు పలికారు. కార్యదర్శి రావికొండలరావు సంస్థ చైర్మన్ శ్రీ ఓబుల్‌రెడ్డిగారు, అధ్యక్షుడు డాక్టర్ బాలమురళీకృష్ణని ముఖ్యఅతిథి శ్రీ అక్కినేని వేదికమీదకి ఆహ్వానించారు. జానమద్ది హనుమచ్ఛాస్త్రి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

ఇటీవలే స్వర్గస్థులైన సంగీత దర్శకుడు పెండ్యాల, సంగీత విద్వాంసుడు జాన్ హిగ్గిన్స్ భాగవతర్ ఒక నిముషం మౌనాన్ని పాటించిన బాలమురళీకృష్ణ ఘంటసాల విశ్వవిఖ్యాత కృషిని వివరిస్తూ దివంగతులైన దశాబ్దం గడుస్తున్నా సరియైన ఆయన పేరట యే కార్యక్రమం స్మృతిచిహ్నంగా జరపక పోవడం శోచనీయం అన్నారు. శ్రీ అక్కినేని ఘంటసాల చిత్రపటం ముందు ఆయనపాడిన భగవద్గీత వినిపిస్తుండగా 'జ్యోతి' వెలిగించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు.

ముఖ్యఅతిథి అక్కినేనికి చైర్మన్ ఓబుల్‌రెడ్డి మొమెంటో ఇచ్చారు. అక్కినేని చేతులమీదుగా ఘంటసాల సహధర్మచారిణి సావిత్రమ్మకు - సహచరుడు సంగీతకారులకు, ఈ సకలగాయక సంగీతోత్సవంలో పాల్గొన్న కళాకారులందరికీ; వారితో పాటు విద్యావేత్తలకి. సంస్థ అభివృద్ధికి కృషిచేస్తూవున్న చిన్నా పెద్దలకూ, వారి పాటల్ని స్వరాలలోనూ సంకలితం చేసిచ్చిన సంగీతకారులుగా రణ్యాలు స్వరాల్‌కు. మర్చిపోయిన సంగీత దర్శకుడు, మ్యూజిషియన్స్ యూనియన్ కార్యదర్శి అప్పలాచారి. ఇలా మర్చిపోయినా జ్ఞాపకం తెచ్చుకుని

—కొనవ 11 పేజీలో

ఎన్నికల ఫలితాలు (2 వ పేజీ కొరవ)

318467, వదల పెంచలయ్య (కాం.ఐ) 283988
తేడా: 34761

కడప

డాక్టర్ డి. ఎన్. రెడ్డి (తె దే) 332915 వై. శివారెడ్డి (కాం. ఐ) 278607
తేడా: 54308

హిందుపూర్

కె. రామచంద్రారెడ్డి (తె దే) 349238, రఘువ రెడ్డి (కాం. ఐ) 193002.
తేడా: 1,56 237

చిత్తూరు

ఎన్. పి. ఝాన్సీలక్ష్మి (తె దే) 332546, ఎన్. అమరనాథ్ రెడ్డి (కాం. ఐ) 271332
తేడా: 61211

అనంతపురం

డి. నారాయణస్వామి (తె. దే) 302397, డి. పుల్లయ్య (కాం. ఐ) 193658.
తేడా: 108649

కర్నూలు

ఇ. అయ్యపురెడ్డి (తెదే) 253832, వై. విజయభాస్కర రెడ్డి (కాం.ఐ) 246542.
తేడా: 7290

నంద్యాల

మద్దూరు సుబ్బారెడ్డి (తె దే) 298420, పెండేకంటి వెంకటసుబ్బయ్య (కాం. ఐ) 248157
తేడా: 50263

నాగర్ కర్నూలు (ఎస్‌సి)

వి. తులసీరాం (తెదే) 301088, మల్లు అనంతరాములు (కాం ఐ) 211962.
తేడా: 89137

మహబూబ్‌నగర్

జైపాల్ రెడ్డి (జనతా) 274064, మల్లికార్జున్ (కాం ఐ) 193961.
తేడా: 80103

హైదరాబాదు

సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ (ఇండి) 222187, కె. ప్రభాకరరెడ్డి (తెదే) 218706. వి. హనుమంతరావు (కాం ఐ) 130272
తేడా: 4481

సికింద్రాబాద్

టి. అంజయ్య (కాం ఐ) 246369 బి. దత్తాత్రేయ (బిజెపి) 237886
తేడా: 8474

సిద్ధిపేట

జి. విజయరామారావు (తె దే) 253243, ఎన్. ఎల్లయ్య (కాం ఐ) 239042
తేడా: 14201

మెదక్

టి. మాణిక్ రెడ్డి (తెదే) 283624 పి. శివశంకర్ (కాం ఐ) 281708
తేడా: 1916

నిజామాబాద్

టి. బాలగౌడ్ (కాం ఐ) 251172 ఎం. నారాయణరెడ్డి (తెదే) 240725
తేడా: 2147

ఆదిలాబాద్

సి. మాధవరెడ్డి (తెదే) 286440 జి. నరసింహారెడ్డి (కాం ఐ) 233882
తేడా: 54558

పెద్దపల్లి (ఎస్ సి)

జి. భూపతి (తె దే) 246384, జి. శ్రీహరి (కాం ఐ) 199376
తేడా: 46958

కరీంనగర్

జె. చొక్కారావు (కాం ఐ) 243858. డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి (ఏ ఐ సి) 164750
తేడా: 79107

హనుమకొండ

జంగారెడ్డి (బి జె పి) 263762, పి. వి. నరసింహారావు 209564
తేడా: 54198

వరంగల్

డాక్టర్ కల్పనా దేవి (తె దే) 292088, కమాలుద్దీన్ అహమద్ (కాం ఐ) 283632
తేడా: 8456

ఖమ్మం

జలగం వెంగళరావు (కాం. ఐ) 261058, గిరిప్రసాదరావు (సి పి ఐ) 169557, పి. సత్యనారాయణ (సి పి ఐ ఎం) 115609
తేడా: 91499

నల్గొండ

ఎం. రఘుమారెడ్డి (తె దే) 324073, టి. దామోదరరెడ్డి (కాం ఐ) 210663
తేడా: 114410

మిర్యాలగూడ

బి. నరసింహారెడ్డి (సి పి ఐ ఎం) 282373, చకిలం శ్రీనివాసరావు (కాం ఐ) 241218, డి. సరవయ్య (సి పి ఐ) 53707.
తేడా: 42756.

స్పిన్నింగ్ మిల్లు దుస్థితి (4 వ పేజీ కొరవ)

పాయింట్ ఉత్పత్తి జరుగుతుంటేగా, మన నెల్లూరు స్పిన్నింగ్ మిల్లులో మాత్రం 60 గ్రాముల ఉత్పత్తి జరుగుతుందట; అందుచేత నెలకు 40.510 కె. జి. (అంటే 410 బేళ్లు) నూలు ఉత్పత్తి తగ్గిపోయి దాదాపు రూ 20 లక్షలు నష్టం వస్తూంటే స్పిండిల్‌పాయింట్ ఉత్పత్తి పెంచాల్సిందిగా 1982 లోనే ఆం.ప్ర. రాష్ట్రీయ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ కార్పొరేషన్ సూచించినా మన మిల్లు నిర్వాహక అసాముల ఖాతరు చేయలేదట. ఎందుకు ఖాతరు చెయ్యలేకపోయ్యారంటే, నాసిరకం దూది సరఫరా చేసే కాంట్రాక్టర్లతో పాలకవర్గానికి లావాదేవీలట. స్పిండిల్‌పాయింట్ ఉత్పత్తి పెంచితే ఆ 'కమీషన్' పోతుందట! పైగా మిల్లులో 60 ప్రేముఇంటే ముప్పయ్యే పనిచేస్తున్నాయి; ఐదువేల కదుళ్లు మూలబడి మూలుగుతున్నాయి. అందువల్ల నెలకు 829 బేళ్ల నూలు ఉత్పత్తి తగ్గి రూ 16 లక్షలు నష్టం వస్తూంటుంది.

అదేమంటే కార్మికులసంఖ్య పెరిగిపోయింది, అందువల్ల నెలకు లక్షరూపాయలు నష్టంవస్తుందని మేనేజ్‌మెంట్ అంటూంటుంది; కానీ 70 గ్రాముల స్పిండిల్ పాయింట్ ప్రాతిపదికతో, మిల్లులోని 25 వేల కదుళ్ళూ పనిచేయిస్తే ఈ కార్మికులసంఖ్య ఎక్కువేమీకాదు. పైగా దానికి ఒకప్పుడు ఇదే కార్మికులచేత ఓవర్‌టైమ్‌కూడా చేయించి లాభాలు గడించారు, మరి ఇప్పుడుమాత్రం ఈ పాపం కార్మికులమీద ఎందుకు తోస్తున్నారు?

పాపం తొలగించేవారు; నష్టం నష్టం అంటూ నిరుపేద కార్మికుల్ని నిర్దాక్షిణ్యంగా పనిలోంచి తొలగించి ప్రాణం తీసున్నారుకూడా! నూలుకు మార్కెట్ లేదనే సాకుతో 1984 ఏప్రిల్ నెలలో 40 శాతం ఉత్పత్తి తగ్గించడంతో ఈ 'కార్మికద్రోహం' ప్రారంభమైంది. జూన్ నుంచి కార్మికులకు 50 శాతం లే ఆఫ్ ప్రకటించారు. ఇట్లా మూడు నెలలు గడిచి, అక్టోబరు 8 తేదీ నుంచి 'శ్రీసుబ్రహ్మణ్యం గోవిందరాజులు' అంటూ, మొత్తం మిల్లునే మూత వేసేటి చేతులు కడిగేసుకున్నారు. పోతే, కార్మికులలో దాదాపు వందమంది ఉద్యోగులున్నారు; వాళ్ళకుకూడా నవంబరు 14 తేదీతో ఉద్వాసన చెప్పేశారు.

అసలింతగా ఈ జిల్లాలోని భారీ పరిశ్రమల్లో ఒకటిగా మనం చెప్పదగిన ఈ నెల్లూరు సహకార నూలుమిల్లుకు ప్రస్తుతానికి నూకలు చెల్లిపోయాయి. గమనించదగిన విషయమేమిటంటే, ఈ మిల్లులో 585 మంది శ్రేణులు కాంది కిందున్నారు. వాళ్ళకిక్కడ బ్రతుకు తెరువు చూపిస్తామనే హామీతోనే ఇప్పుడిమే కాక, ఒక్కొక్క కుటుంబం తరఫున కేంద్రప్రభుత్వం రూ 21 వేలుస్థిరనిక్షేపం మిల్లుకు పెట్టుబడిగా పెట్టింది; మిల్లు పెట్టుబడిలో పెద్దవాటా వారిదే-దాదాపు కోటి 20 లక్షలు! అంతవాటా వాళ్ళకరపున బొంది మిల్లుకు పెట్టుబడి గా పెట్టి ఇప్పుడు వాళ్ళకు మొండిచెయ్యి చూపించడం ఎంత అన్యాయమో, ఎంత నమ్మకద్రోహమో చూడండి! వాళ్ళిప్పుడు వీధుల పాలై, వాళ్ళను ఆకలిచావులు దావమంటున్నారే; ఇది ఎంతసిగ్గుచేటైన తనంగావుందో గమనించండి!

భూతపతి మూలబడ్డ మిల్లు మళ్ళీ నడవాలంటే, కనీసం 80 లక్షలు కావాలట ఈ దూది కావాలి, అందుకు డబ్బు కావాలి. అప్పుగాకూడా తీసుకరావచ్చు; కానీ మనమిల్లుకు అంత పరపతి ఎక్కడేదిప్పుడు? ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన రు. 46 లక్షలు ఇంతదాకా చెల్లించలేదట, పైగా కాం: శీసల పునరావాసానికి సంబంధించి రు. 4 లక్షలు రావాలట; అదీ ఇవ్వలేదు. ఈ యిరైలక్షలైనా వెంటనే విడుదలచేస్తే, మిల్లు ఈ చెరనుంచి విడుదల అవుతుంది. కానీ ఎవరు ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి ఆ డబ్బు తెచ్చేవారు? రాజశేఖరంగారు మేనేజింగ్ డైరెక్టరుగా వున్నరోజుల్లో ఆయన ఏవో కంటాలుపడి డబ్బు మంజూరు చేయించుకొచ్చి, మిల్లు మాటాలలోకి తీసుకరావడమే గాక, కార్మికులకు 20 శాతం బోనస్‌కూడా ఇచ్చారట. ఇప్పుడు మళ్ళీ ఆయన్ను వేస్తేగానీ మిల్లు జాగునడవదని కార్మికులంటున్నారు. కార్మికుల్ని తగ్గిస్తే మిల్లు నష్టం పూరించవచ్చునని మేనేజ్‌మెంటు చేస్తున్న వాదనలోకత పద్దైన ఒకన్న సామెతగా ఉంది. మిల్లును పూర్తి కెపాసిటీతో నడిపిస్తే 585 మంది అప్రెంటిస్సులతోపాటు కార్మికులందరికీ చేతినిండా పని వుంటుంది. ఐతే ఎందుకు నడవనయ్యా అంటే నడిపితే మేనేజ్‌మెంటు స్వార్థప్రయోజనాలు దెబ్బతింటాయుట పాపం; పైగా తమ పాపాల బయటకు కంటా వుండేందుకు, మిల్లు మూతవేతకూడా అంటున్నారు, అదీసంగతి.

మిల్లుకు సంబంధించిన మూడు కార్మిక సంఘాలు- ఐ. ఎన్ టి. యు. సి. సి ఐ టి యు, తెలుగుదేశం కార్మిక సంఘం- ఉన్నాయి. అవి మూడూ ఒకేపట్టుపైన మిల్లును వెంటనే తెరవాలని ప్రభుత్వాన్ని కోరుతూ, డిసెంబరు నెలాఖరులోగా తెరవకపోతే, ప్రత్యక్ష చర్యకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు; తమ తరఫున శ్రీ ఎల్వీ కృష్ణారెడ్డిని హైదరాబాదులో ప్రభుత్వ వర్గాలతో సంప్రదించాల్సిందిగా కోరారు.

అసలు కార్మికులకు వేతనాలు బకాయిపెట్టడమేమిటి? ఆ వేతనాలు వెంటనేచెల్లించి, మిల్లు వెంటనే తెరిచి, అందరికీ పనికల్పించాల్సిందిగా కార్మికులు కోరుతున్నారు, మరి సర్కారువారు ఏమిచేస్తారో, 875 మంది కార్మికుల బతుకుతెరువు ఏమికాబోతుందో-చూద్దాం!

—

ఊరు-పేరు

(8 వ పేజీ కొరవ)

వీరపల్లన్న యుద్ధేశబంటు
బిరుదు కస్తూరిరంగ బిరదపట్టోదింకె

"....సింకంద్రి వెంకట క్షత్రపేంద్రు
డింకరికి మించి మీనాళ మెరగమనగ
వెలయజేసిరి రావిళ్ళకుం పవిత్ర
గాయగోపాళ వెల్లర గండబిరుద
సాహసమృగేంద్ర! ముద్దుకృష్ణ
శౌరి ద్ర!"

—కాంచనిర్ణయంలో రావిళ్ళ వెంకటపతి అతని తనయుడు ముద్దుకృష్ణనాయుని ప్రస్తావనవుంది 1860 నాటి Places Names అనేపుస్తకంలో వర్వేపల్లి Sarl Strait అని అర్థం చెప్తూ Remains of old ROHILLA FORT, Stone tank in front of the gate another within the front అంటూను. డి పి అర్థం, రావిళ్ళ కుటుంబీకుల వర్వేపల్లి కోటను నిర్మించి కంపకల క్రమేణాకని చెప్పు కొనవచ్చు. విజయనగర రాజ్యపతనానంతరం వర్వేపల్లి కోట ఆర్కాటు నవాబు పరిపాలనలోవుంది. ఆ వూరు కూడా దిన్ని వర్వేపల్లి అనే వ్యవహరించారు. ఇప్పటికీ కోటలో ని కోనేరు వున్నాయి.

పవియ-పవిత్రక్షేత్రం. అంటే పరిభూమి-పరిపల్లి అంతే పరిపంచే పొలాలున్న వూరు. కాంగ్రెస్ ప్రముఖ నాయకులు పావుపల్లి అయివుంటుంది.

వర్వేపల్లి రాధాకృష్ణ పండితులు పూర్వీకులు ఏకాలంగదా వతనావంతరం వర్వేపల్లినుండి తిరుత్తణికి. తర్వాత తిరుపతిలో స్థిరపడ్డారని అనిపిస్తోంది.

—

స్టేట్స్ వృక్షాలు

(8 పేజీ కొరవ)

పోలీసులంటే పెద్దవాలయి ఎవరికి తెలియని రహస్యాన్ని తెల్సుకోవాలని తహతహ లాడుతున్నవారు లవ్, క్రైమ్ సస్పెన్స్ హారర్‌లో ఉన్న ఉపచిత్రాన్ని చూడొచ్చు. మరి ఆ స్క్రీన్‌లో శేలులు భాలీచేసుకోదంతోపాటు తయ, వృద్ధాలా వల్ల, వున్న డైరెక్టర్ని భాళీచేసుకో వచ్చు. మొదటిది చాల్లుగా మార్చుకో వచ్చు. ఏదు తరం ను సిద్ధంగావుండే చిత్రం.

—

అక్కినేని

(9 వ పేజీ కొనసాగింపు)

పేరు సేవా ఋద్ధి పరిష్కరించాడు.

"ఘంటసాల నా కంఠానికి [illegible] ఒక [illegible] ఆయన మరణంతో [illegible] మూగవోయింది." అంటూ అక్కినేని ఘంటసాలతో తన [illegible] అనుబంధాన్ని, స్వయానుభవ [illegible] కొంతెం [illegible] వివరంగా వివరించారు. "నేను సినిమాల్లో [illegible] ఉంది. [illegible] రెడ్డి [illegible] తన [illegible] మూగవోయింది [illegible] (శ్రీమతి [illegible] తెలుగు) [illegible] 'ట్రబుల్ సమ్ పార్ట్' [illegible] గాత్రం [illegible] పాడుతుంది, గుర్తింపు [illegible] స్వామి. "అంటూ [illegible] సొంత [illegible] చెప్పుకొచ్చారు. "[illegible] నేను [illegible] నేను [illegible] పెట్టను." అని తన రాజకీయ జీవితం గురించి చెప్పారు.

ముఖ్యఅతిథి అక్కినేని, వ్యాఖ్యాత [illegible] మాట్లాడిన మాటల్లో [illegible] ప్రాధాన్యం ఇచ్చి [illegible] ఘంటసాల'తోనే మొదలన్న [illegible] గోపాలం [illegible] ఎల్. ఆర్. [illegible] వేంకటరావు, [illegible] ప్రాధాన్య [illegible] విశ్లేషణాత్మకంగా [illegible] జాగ్రత్తగా జరిగి

[illegible] ఇంకా [illegible] కలిగి [illegible] ఘంటసాలకు [illegible] ప్రత్యేకతను [illegible] హీరో [illegible] ప్రతిభ [illegible] తన [illegible] ప్రత్యేకతలే [illegible] ఘంటసాలకే పాటలో కాకుండా [illegible]

ఇక వరలాయక సంగీత కార్యక్రమంలో రావు బాలసరస్వతీదేవి, జమునారాణి, ఎస్. జానకి, [illegible] లక్ష్మీకళ్యాణి [illegible], సుసంధ్య [illegible] రామమూర్తి [illegible] ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, [illegible] రాజేశ్వరరావు [illegible] శ్రీనివాస్, రమేష్, ఆనంద్, ప్రకాశరావు పాల్గొన్నారు. వీరు పాల్గొన్నంత మాత్రాన 'సంగీత గాయం' అన్న [illegible] ..... [illegible] రాలేదు. [illegible] రాలేదు. అక్కినేని [illegible] ఎక్కడలేని [illegible] [illegible] మధ్యాహ్నం [illegible] ఎస్. [illegible] [illegible] కలిగించిన [illegible] [illegible] ఎందుకు జరిగిందో? [illegible] తెలియదుగాని [illegible] పాల్గొనకుండా ఇది వరల గాయని సంగీత కార్యక్రమం ఎలా అయిందా అన్న సందేహం మిగిలి పోయింది.

[illegible] యువాభూమి [illegible] ఘంటసాల గారి [illegible] ఉన్నప్పుడు [illegible] కొత్త [illegible] సమాజం [illegible] గుర్తించి గౌరవిస్తారా? [illegible] అలాగే రమేష్, ఆనంద్, ప్రకాశరావు పాల్గొన్న [illegible] ఘంటసాల [illegible] విజయకుమార్, [illegible] గౌరవించి [illegible] అవకాశం ఎందుకు కల్పించలేదు?

[illegible] కార్యక్రమం [illegible] ఆ కింద [illegible] [illegible] తెలియజేయాలి.

ఓటింగు సరళి

(4 వ పేజీ తరువాయి)

52	[illegible]రెడ్డిపాళెం	298	178
53	,,	289	206
54	రాజుపాళెం	381	284
55	వావిలేటిపాడు	185	272
56	,,	164	192
57	గుండ్లపాళెం	154	200
58	పద్దిపాళెం	288	186
59	కొండాయపాళెం	240	417
60	భక్తవత్సలనగర్	282	285
61	,,	125	248
62	,,	191	259
63	[illegible]పాళెం	229	212
64	,,	165	184
65	[illegible]పల్లి-I	281	264
66	[illegible]గూడూరు	326	283
67	,,	303	253
68	వరిగొండ	324	231
69	,,	319	209
70	,,	270	124
71	,,	261	101
72	తోటపల్లిగూడూరు	314	355
73	,,	320	280
74	తోటపల్లి	254	258
75	మాదర్లవారిపాళెం	206	152
76	,,	175	137
77	కొత్తపక్కుతారిపాళెం	129	44
78	పానిరెడ్డిపాళెం	338	180
79	,,	292	186
80	చిన్నచెరుకూరు	194	196
81	,,	147	181
82	వరుకూరు	248	144
83	,,	253	148
84	పేడూరు	277	258
85	,,	294	212
86	చింతోపు	131	218
87	ముంగలదొరువు	321	121
88	[illegible]పల్లి	196	214
89	,,	379	144
90	పోర్ట్ అములూరు	337	119
91	పొట్లపూడి	214	237
92	,,	166	180
93	కొత్తపాళెం	417	116
94	వంబాగ్నులక్షంక్రగ	129	204
95	వెంకనపాళెం	469	81
96	,,	394	90
97	మహాలక్ష్మీపురం	257	113
98	,,	222	104
99	నెల్లిబట్లుపట్టిగ	414	279
100	కోడూరు	182	[illegible]
101	,,	188	90
102	కొత్తకోడూరు	[illegible]	[illegible]
103	ఊటూరు	288	[illegible]
104	,,	210	77
105	,,	180	234
106	మలందనం	341	323
107	పశర్లపూడి	288	165
108	,,	246	150
109	సుసుమూరువారిపాళెం	427	317
110	అనంతపురం	700	72
111	నెంటూరు	486	273
112	కృష్ణాపట్నం	273	284
113	,,	246	217
114	గోపాలపురం	376	164
115	ముత్తుకూరు	395	286
116	,,	370	270
117	,,	442	104
118	,,	420	176
119	మామిడిపూడి	355	123
120	తాళ్ళపూడి	158	174
121	జమ్మలమిట్ట	192	138
122	దువ్వూరువారిపాళెం	271	120
123	నారికేళపల్లి	322	425
124	దమ్మాయిపాళెం	487	121
125	వల్లూరు	274	136
126	ఎర్రన్నతోపు	460	82
127	పంతాపోలూరు	366	300
128	,,	303	308
129	బ్రహ్మదేవం	295	187
130	,,	282	266
131	ఈశలవారిపాళెం	342	174
132	గోవిందరెడ్డిపాళెం	267	101
133	పెంటపర్తి	204	240
134	,,	168	236
135	గొంగమూడి	137	272
136	,,	221	346
137	ఎవికెల్లి	142	313
138	తిక్కవరప్పాడు	287	312
139	జోసప్ పేట	143	242
140	పొద్దెంపాడు	202	196
141	,,	169	177
142	నిడిగుంటపాళెం	270	273
143	,,	182	291
144	ఇస్కపాళెం	235	251
145	,,	222	223
146	కాటిపర్తిపాళెం	325	358
147	సర్వేపల్లి	194	365
148	,,	174	194
149	,,	134	332
150	రామచామకండ్రిగ	120	195
151	ఇడిమేపల్లి	93	223
152	,,	54	238
153	ఈదగాలి	394	80
154	,,	168	79
155	,,	246	32
156	పూడిపర్తి	280	201
157	,,	221	191
158	ఎగువమిట్ట	308	187
159	పుంజులూరుపాడు	276	309
160	తిరుమలంపాళెం	357	208
161	గుడ్లూరువారిపాళెం	356	224
162	ఈపూరుపల్లి-I	248	136
163	వెంకపపాళెం	263	200
164	,,	306	193
165	మిట్టపాళెం	34	421
166	వంటపాళెం	247	295
167	,,	118	244

సవరణ

28-12-84 ఉదయభారతి దినపత్రిక 8వ పేజీ [illegible] కోవూరు డి. ము. కోర్టు O. P. 81/83 ఎరుగు E. P. 81/83 [illegible] కోవూరు డి. ము. కోర్టు O. P. 60/82 ఎరుగు E. P. 60/82 గా సవరించుకోవలెను.

—[illegible] గోదలరామిరెడ్డి

అడ్వకేటు, కోవూరు.

In the Court of the District Munsif Kadiri

O S 33/76 E P 303/83

Between

State Bank of India Kadiri represented by its Branch Manager Kadiri —DHr.

1) M. Abdul Rahiman

2) Mymunneesa Bagum

JDRs

— వేలము ప్రకటన —

పై నెంబరు దావాలో వాది పై నెంబరు దావా డిక్రీకి పనూలు చేసుకొను నిమిత్తం ప్రతివాదులకాయాకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలమునకు కోరియున్నందున సదరు ఆస్తులు 29-1-85 తేది ఉదయం 10 గంటల లగాయతు సాయంత్రం 5 గం॥ వరకు పై కోర్టులో వేలము వేయబడును. కొనదలచినవారు కోర్టు షరతులకు లోబడి వేలము పాడవచ్చును.

—షెడ్యూలు—

అనంతపురం జిల్లా కదిరి తాలూకా కదిరి సబ్ రిజిష్ట్రేషను చేరిన కదిరి మునిసిపాలిటీకి చెందిన ఇంటి వివరం House bearing Door No. 3/126-A. తూర్పు] కాలువ దక్షిణం రస్తా పడమర పి. మహబూబ్‌పీరా ఇల్లు ఉత్తరం] బాషా ఇల్లు. పై చెక్కుబందిలోని తూర్పు - పడమర 32 లింకులు ఉత్తర-దక్షిణం 30 లింకులు, కొలతగల ఇల్లు దక్షిణ వాలి [illegible] రూము, హాలు 4 అంకణముల ఇల్లు, ఇంటి ముందర ఖాళీజాగా, తలుపులు ద్వారబంధనాలు, దిగువ జాగా కట్టడములు వగైరా పూరా

DHR Value Rs. 4000 00

Ameena Value Rs 10000/-

—టి. వెంకటరమణ

డి. హో. తరఫు అడ్వొకేటు

మిక్కిలింపేట గ్రామపంచాయితి

Roc No. 31/84

తేది 28-12-84

టెండరు ప్రకటన

మిక్కిలింపేట గ్రామపంచాయితీకి 1 x 40 వాట్సు 4' ట్యూబు సెక్సెట్సు (చోకు, కండెన్సరు, బల్బు, స్టార్టరు, మరియు క్లాంపులు, వైరుతో సహా) 15 నెంబర్లు సప్లై చేయుటకు క్వాలిఫైడ్ క్రిస్ట్ మరియు యూనిట్ల [illegible] డీలర్లవద్ద నుండి సీల్డు టెండర్లు కోరబడినవి. రూ. 10/- దరావతు చెల్లించవలెను. టెండర్లు 19-1-85 తేది సా. 4 గంటలలోగా స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 5 గంటలలోగా టెండరుదార్ల సమక్షమున తెరవబడును. మిగిలిన వివరములు పంచాయితీ కార్యాలయంలో [illegible] తెలిసికొనవచ్చును.

బలికిరి రమణయ్య

సర్పంచ్

వెంగళరావే దిక్కు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ (ఐ) పట్ల తిరిగి అభిమానం పెట్టుకోవటానికి వారు సిద్ధంగా లేరని ఓటు వేశారని వారు అంటున్నారు.

ఈ ఆంధ్రాలో వాస్తవం వేరుగా ఉంది. కాంగ్రెస్ (ఐ) నాయకురాలు శ్రీమతి గాంధీ హత్యానంతర పరిస్థితిలో వచ్చిన సానుభూతిని గమనించి ఆ లాభం పొందాలని రామారావు పని అయిపోయిందని భావించారు, కాని ఓటింగుకు తగిన ప్రచార వ్యూహాన్ని రూపొందించుకోవటంలో వారు విఫలమయ్యారు. పిసిసి కార్యవర్గం నాయకులు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి రాష్ట్ర పరిస్థితి చాలా బాగున్నదని అతిశయోక్తులతో చెప్పి తప్పుడు సమాచారం ఇచ్చారు. ఫలితంగా బ్రహ్మానందరెడ్డి, ఆచార్య రంగా వంటి వృద్ధులతోపాటు అనేకమంది హేమాహేమీలకే తిరిగి టికెట్లు ఇచ్చారు. దీనికి ఎన్. టి. రామారావు ఆయన మిత్రపక్షాలవారు ఒక్కో పార్లమెంటు స్థానం నుండి ఎన్నికైన కేంద్రమంత్రులను పేరుపేరునా విమర్శించి ప్రజలకు వారేమీ చేయలేదని ప్రచారం చేయటంతో కాంగ్రెస్ (ఐ) కి మొండిచెయ్యి తగిలింది. పూర్తిగా కొత్తవారిని ఎంపిక చేసివుంటే పార్టీకి మంచి అవకాశం వుండేదని ఇక్కడి చాలా మంది కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులు తమ ప్రచారానికి డబ్బు కొరతను బాగా ఎదుర్కొన్నారు. పార్టీ వారికి తగినవిధంగా ఏమాత్రం సహకరించలేదనే ఆరోపణ ఒకటి వుంది. దానికితోడు ఎన్నికలలో పిసిసి నాయకత్వం సక్రమంగా పనిచేయలేదని ఆరోపణలు కూడా వున్నాయి. పిసిసి (ఐ) సంయుక్త కార్యదర్శి వి. హనుమంతరావు కేంద్రమంత్రి మల్లికార్జున్ వంటి వారు బోగస్ అభ్యర్థులపై వైరం కొరకు దాగా ఎదుర్కొన్నారు. పిసిసి కార్యవర్గంలో కొందరు అభ్యర్థుల ప్రచారం పెట్టలేదు. మరికొందరు అభ్యర్థులు ఇందిరాగాంధీ హత్య సానుభూతి వున్నందున తాము గెలిచితీరుతామనే ధీమాతో ప్రచారంలో గ్రామాలను సందర్శించి ఓటర్లను కలుసుకోలేదు. కిందిస్థాయి కార్యకర్తలను పట్టించుకోకుండా కొందరు కలుపుగోలుతనం లేనివారు పట్టణాలకే పరిమితమై పోయారు.

వెంటనే శాసనసభ ఎన్నికలున్నందువల్ల ఈసారి ఎన్నికల సందర్భంగా పార్టీలో అంతర్గత ద్రోహం వుండదని అందరూ అనుకున్నారు. కాని అందరి అంచనాలను తారుమారుచేస్తూ కాంగ్రెస్ ఐ పార్టీ నాయకులు అభ్యర్థులను వెన్నుపోటు పొడవటానికి వెనుకాడలేదు. నల్గొండ, మహబూబ్‌నగర్, కర్నూలు, నంద్యాల, వరంగల్ వంటి అనేక జిల్లాలలో పెద్ద ఎత్తున విద్రోహచర్యలు జరిగాయి. ఉదాహరణగా చెప్పాలంటే కేంద్రమంత్రులు విజయభాస్కరరెడ్డి, వెంకటసుబ్బయ్య పరస్పరం ఒకరినొకరు ఓడించుకునేందుకు ప్రయత్నాలు చేశారని, ఫలితంగా ఇద్దరూ ఓడిపోయారని అంటున్నారు. మరో కేంద్రమంత్రి పి. వి. నరసింహారావు ఓడిపోవటానికి పూర్తిగా విద్రోహమే కారణమని తెలుస్తున్నది.

నాదెండ్ల భాస్కరరావును పూర్తిగా దెబ్బతీయాలని ఆయనను ఉపేక్షిస్తే శాసనసభ ఎన్నికల పొత్తుకుదుర్చుకొని తిరిగి ముఖ్యమంత్రి అవుతాడని పి. సి. సి. ఐ గుప్పిట్లో పెట్టుకున్న ఒక వర్గం భయపడి, ఆయన వర్గం మాజీ ఎం ఎల్ ఏ లను పిరాయింపులకు ప్రోత్సహించింది. లోక్‌సభ ఎన్నికలు వస్తున్న తరుణంలో వారిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. భాస్కరరావు వర్గాన్ని పిరాయింపులకు ప్రోత్సహించి, తన ప్రతిష్ఠను కాంగ్రెస్ పడగొట్టిందని రామారావు చేస్తున్న ప్రచారానికి అందువల్ల పూర్తిగా బలం చేకూరింది. పెరిగిన ఈ పరిణామాల్లో పార్టీ పతనానికి దారితీశాయి.

లోక్‌సభ ఎన్నికలలో ఘోరంగా ఓటమి చెందటానికి కేంద్రమంత్రి విజయభాస్కరరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పి. సి. సి. అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి పూర్తిగా బాధ్యులని కాంగ్రెస్‌లోని ఒక వర్గం ఆరోపిస్తున్నది. పార్టీని తిరిగి గట్టెక్కించటానికి ప్రజలలో పార్టీకి వున్న ఆదరణ ఓటర్లలో మలుచుకోవటానికి వెంగళరావు సారథ్యమొక్కటే శరణ్యమని ఈవర్గంవారు ఎప్పటినుంచో చెబుతున్నప్పటికీ విజయభాస్కరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి అడ్డుపడ్డారు. అయితే ఇప్పుడు సంభవించిన ఓటమిదృష్ట్యా అధిష్టానవర్గంవారికి వీరి పని ఎంతో తెలిసిందని, అందువల్ల వెంగళరావుకు బాధ్యతలు అప్పగిస్తారని తెలిసింది.

— —

జనవాణి

(8 వ పేజీ తరువాయి)

వాదోడుగా ఉంటూనే తమ అస్తిత్వాన్ని కాపాడుకోవచ్చు. నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించకపోతే, ఈనాయకులుగా చెలామణి అవుతున్నవారు ప్రజాదృష్టిలో నవ్వుపాలు కాకమానరు.

నెల్లూరు -కె రామకృష్ణారెడ్డి

జయపతాక

"సూర్యచంద్రులు వెలుగుదాక
ఇందిరమ్మదె జయపతాక"

-భారతీయుడు

ఓటు విలువ తెలుసా?

ఆంధ్రప్రదేశ్ లో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు చూస్తే, ఆంధ్రులకు ఓటువిలువ తెలియదేమో. ఓటును ఎప్పుడు ఎట్లా వినియోగించుకోవాలో వారింకా తెలుసుకోలేకపోతున్నారనిపిస్తుంది. 1977లో దేశమంతా కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓటువేస్తే, మనరాష్ట్రం మాత్రం అన్ని స్థానాలూ కాంగ్రెస్‌కే ఇచ్చింది. రెండేళ్లలోనే దేశప్రజలు తమతప్పు సరిదిద్దుకొని 1980 లో మళ్ళీ కాంగ్రెసును గెలిపించారు.

1977 లో దేశప్రజలు చేసిన తప్పిదాన్ని 1983 లో మన రాష్ట్ర ప్రజలు చేశారు. ఎన్ టి ఆర్ రాష్ట్రానికేదో ఒరగబెడ్తాడని ఆశించారు, కానీ అది అడియాశేనని రెండేళ్లలోగానే తేలిపోయింది, ఐనా రాష్ట్ర ప్రజలు తమ తప్పు సరిదిద్దుకోలేకపోయారు; పైగా ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో పొరపాటు చేశారు. అన్ని రాష్ట్రాలకంటే అధికంగా కేంద్ర మంత్రివర్గంలో మనకు స్థానం కల్పించి గౌరవించిన కాంగ్రెస్‌ను ఓడించి మంచి గౌరవం ఇచ్చారు. ఈ తీర్పును పరిహాసాస్పదమైన మేము ఎవ్వరమూ హర్షించలేకున్నాము.

బొంబాయి -జి శ్యామలారెడ్డి

పంట బీమా కావాలి!

మన జిల్లాలో 1984 సంవత్సరంలో జరిగిన వర్షాలవల్ల సముద్రతీర ప్రాంతాలలో మొలగొలుకులు పైరు పూర్తిగా కుళ్ళిపోయింది. మే నెలలో ఈ గోస్త్రైవర్ తెగుళ్లతో మళ్ళీ పైరు నష్టమైంది. అక్టోబరులో వేసిన మొలగొలుకు, నవంబరులో వేసిన ఐ ఆర్. 20 నారు నవంబరు గాలివానకు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఒకే ఒక్క సంవత్సరంలో నాలుగుసార్లు రైతు ప్రకృతిపైన తిరుగుబాటుకు గురై తీరని నష్టాలపాలయ్యారు.

రైతు పరిస్థితి అస్తవ్యస్తం. విచిత్రంగా తయారైంది, నష్టం జరిగిపోయిన తర్వాత రుణాలు ఇవ్వడం, శిస్తులు మాఫీ చేయడం వగైరా సహాయాలు చేస్తున్నారు కానీ నిజానికి రైతుకు జరిగిన నష్టానికి తగిన సహాయం అదికాదు. రైతును ఈ దుస్థితినుంచి శాశ్వతంగా కాపాడాలంటే పంట బీమా పథకం ప్రవేశపెట్టడం ఒక్కటేమార్గం. అదొక్కటే రైతును ఇటువంటి విపత్కర పరిస్థితులనుంచి బయటపడెయ్యగలదు.

మన జిల్లాలో సముద్రతీరప్రాంతం తరచు ప్రకృతి కోపానికి గురిఅవుతున్న దృష్ట్యా వెంటనే పంట బీమా పథకం అమలుజరిపి రైతును ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. దీని కోసం రైతులు, రైతు నాయకులు అవసరమైతే ఆందోళనైనా చేయాలి.

మొలగనూరు -టి. వెంకటకృష్ణారెడ్డి

కేంద్రంలో ఆంధ్ర మంత్రులు

శ్రీ పి. వి. నరసింహారావు (రక్షణశాఖ)

శ్రీ టి. అంజయ్య (కార్మికశాఖ)

EDITED, PRINTED & PUBLISHED BY N. SREE RAMAMURTHY AT THE ZAMIN RYOT PRESS, THIPPARAJUVARI STREET, NELLORE (A. P.)